


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 385 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 24 ఫిబ్రవరి 2026 | వెల : 4/-




# ఎవరికో సీటు?

రాష్ట్రంలో రాజ్యసభ సీట్ల కోసం పెద్ద సంఖ్యలో ఆశావహుల పోటీ

మార్చి 3 వరకు నామినేషన్లకు గడువు ఉండటంతో ఎంపికపై కసరత్తు షురూ

దిల్లీలో అధిష్ఠానం వద్ద లాబీయింగ్ చేస్తున్న కొందరు నేతలు

## సీనియార్టీకా? విధేయతకా?
## లేక పార్టీ అవసరాలకా?
## ఆ 2 సీట్లు వరించేదెవరిని?



హైదరాబాద్

రాష్ట్రంలో రాజ్యసభ సీట్ల కోసం కాంగ్రెస్ పార్టీలో పెద్ద సంఖ్యలో ఆశావహులు పోటీ పడుతున్నారు. మార్చి 3 వరకు నామినేషన్లకు గడువు ఉండటంతో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ముమ్మరమైంది. కొందరు దిల్లీలో అధిష్ఠానం వద్ద లాబీయింగ్ చేస్తున్నారు. మరికొందరు రాష్ట్రంలో ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడి ద్వారా ప్రయత్నాలు జరుపుతున్నారు. జాతీయ ప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాలు, సామాజిక సమతౌల్యం ఈ మూడు అంశాలను దృష్టిలో పెట్టుకుని ఇద్దరు అభ్యర్థులను ఎంపిక చేసే దిశగా రాష్ట్ర, జాతీయ నాయకత్వాలు కసరత్తు చేస్తున్నాయి. రాష్ట్రంలో రాజ్యసభ ఎన్నికల వేడి పెరిగింది. రెండు సీట్లు ఖాళీ కావడంతో వాటి భర్తీకి అవసరమైన పూర్తి మెజారిటీ ఉన్నట్లు కాంగ్రెస్ చెబుతోంది. ఒక సీటు ఏఐసీసీ కోటా కింద వెళ్లే అవకాశం ఉండగా, మరొకటి రాష్ట్ర ప్రాధాన్యత కింద నిర్ణయమయ్యే అవకాశం కనిపిస్తోంది. జాతీయ అవసరాలు ఒక వైపు, రాష్ట్ర సమీకరణాలు మరో వైపు. ఇప్పుడు అందరినీ తొలిచే ప్రశ్న ఒక్కటే. పార్టీ ఎవరికి అవకాశం ఇస్తుంది? సీనియార్టీకా? విధేయతకా? లేక పార్టీ అవసరాలకా? రాజ్యసభ సీట్ల భర్తీ కోసం ఏ ప్రమాణాలు తీసుకుంటారు అన్న చర్చ పార్టీలో కొనసాగుతోంది. రాష్ట్ర శాసనసభలో మొత్తం 119 మంది సభ్యులు ఉన్నారు. ఒక రాజ్యసభ సీటు గెలవాలంటే 40 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. కాంగ్రెస్‌కు తగిన సంఖ్యాబలం ఉంది. రెండు సీట్లు సులభంగా గెలుచుకునే పరిస్థితి ఉంది. ఈ రెండు సీట్ల కోసం పెద్ద సంఖ్యలో నేతలు ప్రయత్నాలు - మిగతా3లో




తమిళనాడులో 74 లక్షల

## ఓట్లు తొలగింపు

- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు మోగనున్న ఎన్నికల నగారా
- ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం తుది ఓటర్ల జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం
- పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికం

# 2027లో జనగణన ప్రక్రియ

- హైదరాబాద్ మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని కేబినెట్ నిర్ణయం
- కొనసాగుతున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- శాసనసభ బడ్జెట్ సమావేశాలపై మంత్రివర్గ భేటీలో చర్చ
- మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకోవాలని కేబినెట్ నిర్ణయం



హైదరాబాద్

సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ కొనసాగుతోంది. మంత్రివర్గ సమావేశంలో పలు అంశాలపై చర్చిస్తున్నారు. ముఖ్యంగా శాసనసభ బడ్జెట్ సమావేశాలపై భేటీలో చర్చ జరుగుతోంది. వేసవి కాలం మొదలైనందున వచ్చే 3 నెలలపాటు తాగునీటి సరఫరా ప్రణాళికతో పాటు, ఆరోగ్యం, విద్యకు సంబంధించిన అంశాలపై కేబినెట్‌లో చర్చ జరుగుతున్నట్లు సమాచారం. హైదరాబాద్ మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జనగణన 2027ను చేపట్టేందుకు రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గం చర్చించినట్లు సమాచారం. రెండో దశ జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది - మిగతా3లో



## గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్‌గా 'హైదరాబాద్'

'రెడీ టూ వర్క్ ఫోర్స్' గా తెలంగాణ యువత

ఆవిష్కరణలకు ఊతమిచ్చే ఇన్నోవేషన్ ఎకో సిస్టం

'ది హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్

ఐటీ మాత్రమే కాకుండా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్, ఏరో స్పేస్, మాన్యుఫ్యాక్చరింగ్, ఫిన్ టెక్, డీప్ టెక్, రిటైల్ తదితర రంగాల్లోనూ హైదరాబాద్ ను 'గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్'గా మార్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. అందు కోసం... పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా తీర్చిదిద్దడం, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే గ్లోబల్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సోమవారం నానక్ రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో - మిగతా3లో



## బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలి

- ఆ రాష్ట్ర ప్రజలకు మోదీ లేఖ
- త్వరలో బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు
- ఈ నేపథ్యంలో బంగాల్ ప్రజలకు ప్రధాని మోదీ లేఖ
- బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని పిలుపు

## వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారు

రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశంలో రుగ్మతలకు పరిష్కారం

దేశంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేయాలని బిజెపి ప్రయత్నం చేస్తుంది

ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

"కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలి"



హైదరాబాద్

రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధానమంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలి రెండు రాష్ట్రాల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన వికారాబాద్‌లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరం లో మాట్లాడారు. "కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలి" అన్న అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారు అని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సి టీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు. - మిగతా3లో

## తమిళనాడులో 74 లక్షల ఓట్లు తొలగింపు

తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగనున్న తరుణంలో ఓటర్ల జాబితా ప్రక్షాళన ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చింది. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం ఈరోజు తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అర్చనా పట్నాయక్ విడుదల చేశారు. తాజా జాబితా ప్రకారం రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 5.67 కోట్లుగా నమోదైంది. గతంలో ఉన్న 6.41 కోట్ల ఓటర్లతో పోలిస్తే, ఈ ప్రక్షాళనలో ఏకంగా 74 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించడం గమనార్హం. డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి పేర్లు, నివాసం మారుతున్న వారి వివరాలను క్షుణ్ణంగా వెరిఫై చేసిన తర్వాతే ఈ భారీ తొలగింపులు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. లింగ నిష్పత్తి పరంగా చూస్తే ఈసారి కూడా తమిళనాడులో మహిళా ఓటర్లే ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారు. మొత్తం 5,67,07,380 మంది ఓటర్లలో 2.89 కోట్ల మంది మహిళలు ఉండగా, 2.77 కోట్ల మంది పురుషులు, 7,617 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. డిసెంబర్ 19 నుంచి జనవరి 30 వరకు వచ్చిన లక్షలాది అప్లికేషన్లను పరిశీలించి, అర్హులైన కొత్త ఓటర్లను కూడా జాబితాలో చేర్చారు. ఈ వేసవిలో జరగబోయే ఎన్నికల కోసం ఈ జాబితానే కీలకం కానుంది.

## తేజస్ 'క్రాష్' కాలేదు..

## చిన్న సాంకేతిక సమస్యే: హెచ్ఏఎల్ స్పష్టత

**తేజస్ జెట్ క్రాష్ అయిందన్న వార్తలను ఖండించిన హెచ్ఏఎల్**

**అది ప్రమాదం కాదని, భూమిపై జరిగిన చిన్న సాంకేతిక సమస్య అని వెల్లడి**

**ప్రపంచంలోనే తేజస్‌కు అత్యుత్తమ భద్రతా రికార్డు ఉందని ప్రకటన**

**ఈ ఘటనపై ఐఏఎఫ్‌తో కలిసి లోతైన విచారణ జరుపుతున్నట్లు స్పష్టీకరణ**

భారత వైమానిక దళానికి చెందిన తేలికపాటి యుద్ధ విమానం (ఎల్‌సీఏ) తేజస్ 'క్రాష్' అయిందంటూ వచ్చిన మీడియా నివేదికలను హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఖండించింది. అది ప్రమాదం కాదని, కేవలం ఒక చిన్న సాంకేతిక సమస్య మాత్రమేనని సోమవారం స్పష్టం చేసింది. ఈ మేరకు హెచ్ఏఎల్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. "తేజస్ ఘటనపై వచ్చిన మీడియా కథనాలను గమనించాం. ఇందులో వాస్తవాలను స్పష్టం చేయాలనుకుంటున్నాం. తేజస్ విమానం క్రాష్ అయినట్లు ఎటువంటి నివేదిక లేదు. అది కేవలం ఒక చిన్న సాంకేతిక సమస్య మాత్రమే" అని హెచ్ఏఎల్ తన ప్రకటనలో పేర్కొంది. సమకాలీన యుద్ధ విమానాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ భద్రతా రికార్డులు తేజస్ సొంతమని బలంగా సమర్థించుకుంది. ఈ సమస్యపై నిబంధనల ప్రకారం లోతైన విశ్లేషణ చేస్తున్నామని, భారత వైమానిక దళంతో కలిసి త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపింది. ఫిబ్రవరి 7న ఒక ఫ్రంట్‌లైన్ ఎయిర్‌బేస్‌లో తేజస్ జెట్ బ్రేక్ ఫెయిల్యూర్ కారణంగా రన్‌వేను దాటిందని, విమానం ఎయిర్‌ఫ్రేమ్‌కు పెద్ద నష్టం వాటిల్లిందని, పైలట్ సురక్షితంగా బయటపడ్డాడని కొన్ని మీడియా నివేదికలు పేర్కొన్నాయి. ఈ నివేదికలను హెచ్ఏఎల్ తప్పుడు సమాచారంగా తోసిపుచ్చింది. ఈ ఘటన తర్వాత, భారత వైమానిక దళం (ఐఏఎఫ్) తమ వద్ద ఉన్న సుమారు 30-35 తేజస్ విమానాలన్నింటినీ తనిఖీల కోసం తాత్కాలికంగా నిలిపివేసినట్లు (గ్రౌండెడ్) సమాచారం. ప్రస్తుతం ఈ ఘటనపై భారత వైమానిక దళం 'కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీ'కి ఆదేశించింది.

## ఎర్రకోటకు ఖలిస్థానీ ఉగ్రవాదుల బెదిరింపులు



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం హఠాత్తుగా హై అలర్ట్ ప్రకటించారు. చారిత్రక కట్టడం ఎర్రకోటతో పాటు ఢిల్లీ రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయానికి (అసెంబ్లీ) బాంబు బెదిరింపులు రావడంతో కలకలం చెలరేగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఈ-మెయిల్ ద్వారా పంపిన హెచ్చరికలతో భద్రతా దళాలు వెంటనే అప్రమత్తమయ్యాయి. ఈ బెదిరింపు ఈమెయిల్ ఒక ఖలిస్థానీ ఉగ్రవాద గ్రూపు పేరుతో వచ్చినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. రాజధానిలోని అత్యంత కీలకమైన ఎర్రకోట, సచివాలయం ప్రాంతాలను బాంబులతో పేల్చివేస్తామన్న సందేశం అందగానే ఢిల్లీ పోలీసులు రంగంలోకి దిగి, గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ఘటన నేపథ్యంలో ఢిల్లీ సచివాలయం వద్ద పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అసెంబ్లీ ప్రాంగణంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానాస్పద వస్తువులను గమనిస్తున్నారు. ఒకవైపు గాలింపు చర్యలు కొనసాగుతుండగానే, మరోవైపు ఈ-మెయిల్ మూలాలను కనిపెట్టేందుకు దర్యాప్తు సంస్థలు సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తున్నాయి. ఖలిస్థానీ సానుభూతిపరుల పేరిట వచ్చిన ఈ బెదిరింపుల వెనుక అసలు కుట్రదారులు ఎవరనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఢిల్లీవ్యాప్తంగా భద్రతను మరింత కట్టుదిట్టం చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పర్యవేక్షిస్తున్నారు.

## అమెరికా దాడుల భయం..

## ఇరాన్‌లో పరిస్థితి ఉద్రిక్తం..

**తక్షణమే ఆదేశాన్ని వీడండి .. భారత పౌరులకు ఎంబసీ అడ్వయిజరీ**

**న్యూ ఢిల్లీ :** ఏ క్షణమైనా ఇరాన్ పై అమెరికా దాడులు చేయవచ్చునన్న అంచనాలు, విద్యార్థుల ఆందోళనలతో ఆ దేశంలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌లోని భారత పౌరులకు అక్కడి మన తాజాగా అడ్వయిజరీ జారీచేసింది. తక్షణమే ఆ దేశాన్ని వీడాలని సూచించింది.'ఇరాన్‌లో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా జనవరి 5న భారత ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలకు కొనసాగింపుగా మళ్లీ అడ్వయిరీ జారీ చేస్తున్నాం. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న భారతీయులు (విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు, పర్యాటకులు) కమర్షియల్ విమానాలతో సహా అందుబాటులో ఉన్న ప్రయాణ మార్గాల ద్వారా ఇరాన్‌ను తక్షణమే విడిచిపెట్టి వెళ్లండి. భారత పౌరులు, భారత సంతతి వ్యక్తులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించండి. ఆందోళనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండండి. ఇరాన్‌లోని భారత ఎంబసీతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ ఉండండి' అని ఇరాన్‌లోని భారత ఎంబసీ తన అడ్వయిజరీలో పేర్కొన్నది.అలాగే తాజా పరిణామాల సమాచారం కోసం స్థానిక మీడియాను గమనిస్తూ ఉండాలని సూచించింది. భారతీయులంతా పాస్‌పోర్ట్‌లు, ఐడీ కార్డులతో సహా తమ ప్రయాణ, ఇమిగ్రేషన్ పత్రాలను ఎల్లప్పుడూ తమవద్ద సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పింది. ఈ విషయంలో ఎలాంటి సాయం కోసమైనా భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొంది. ఇప్పటివరకు ఎంబసీ వద్ద మీ పేర్లు నమోదు చేసుకోకపోతే వెంటనే రిజిస్టర్ చేయించుకోవాలి' అని భారత ఎంబసీ తన అడ్వయిజరీలో తెలిపింది.ఇరాన్-అమెరికా దేశాల మధ్య అణు చర్చలు ఇప్పటికీ కొలిక్కిరాలేదు. ఈ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై దాడికి వెనుకాడబోమని అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ సంకేతాలిచ్చారు. ఇప్పటికే అమెరికా పలు విమాన వాహక నౌకలు, జలాంతర్గాములు, ఫైటర్ జెట్‌లను పశ్చిమాసియాలో మోహరించింది. ఈ నేపథ్యంలోనే టెహ్రాన్‌లో మరోసారి ఆందోళనలు చెలరేగాయి. పలు యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఈ పరిణామాలతో ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా, ఇరాన్‌లో తొలిదశ అల్లర్లలోనే 7,105 మంది ప్రాణాలు కోల్పోయారని అమెరికాకు చెందిన ఒక మానవ హక్కుల సంఘం తెలిపింది.

# బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలి

మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని (ప్రభుత్వాన్ని మార్చాలని) ప్రజలను కోరారు. బంగాల్‌ను 'సోనార్ బంగ్లా'గా మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంగాల్ ప్రజలకు నరేంద్ర మోదీ సోమవారం లేఖ రాశారు. ఈ లెటర్లను బీజేపీ కార్యకర్తలు రాష్ట్ర ప్రజలకు అందించనున్నారు.



"మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తాయి. రానున్న తరం భవిష్యత్తు మీరు బాగా ఆలోచించి తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. నేడు 'సోనార్ బంగ్లా' గురించి కలలు కనే ప్రతి యువకుడు, వృద్ధుడు, మహిళలు చాలా బాధలో ఉన్నారు. వారి బాధ నా హృదయాన్ని తాకింది. అందువల్ల నేను నా గుండె లోతుల్లో నుంచి ఒక తీర్మానం చేస్తున్నాను. బంగాల్‌ను వికసిత్ (అభివృద్ధి చెందిన), సంపన్నమైన రాష్ట్రంగా మార్చాలనేది నా సంకల్పం" అని మోదీ లేఖలో పేర్కొన్నారు.

**టీఎంసీపై విమర్శలు**

గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీర్వాద బలంతో తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రైతుల సంక్షేమం నుంచి యువత కలలను నెరవేర్చడం వరకు, మహిళలను సాధికారపరచడం నుంచి సమాజంలోని ప్రతి వర్గాన్ని చేరుకోవడం వరకు తమ ప్రభుత్వ విధానాలు, నిరంతర ప్రయత్నాల సానుకూల ఫలితాలు నేడు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఈ క్రమంలో బంగాల్‌లో అధికారంలో ఉన్న టీఎంసీ సర్కార్‌పై మోదీ మండిపడ్డారు.

"బంగాల్ ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేకపోయినా రాష్ట్రంలో దాదాపు 5 కోట్ల మంది ప్రజల చేత 'జన్ ధన్ యోజన' ఖాతాలు ఓపెన్ చేయించాం. 'స్వచ్ఛ భారత్ అభియాన్' కింద రాష్ట్రంలో 85 లక్షల మరుగుదొడ్లు నిర్మించాం. బంగాల్‌ను పాలిస్తున్న టీఎంసీ సర్కార్ పేదల జీవనోపాధిని లాక్కుంటోంది. మేము మాత్రం చిరు వ్యాపారులు, వ్యవస్థాపకులకు రూ. 2.82 లక్షల కోట్ల విలువైన రుణాలు అందించాం. 'అటల్ పెన్షన్ యోజన' కింద 56 లక్షల మంది సీనియర్ సీటిజెన్స్‌కు ఊరట కల్పించాం. 'ఉజ్వల యోజన' ద్వారా కోటి కుటుంబాలకు ఎల్‌పీజీ కనెక్షన్‌లను అందించాం. తద్వారా మాతృమూర్తులు, సోదరీమణులను పొగ నుంచి విముక్తి కల్పించాం."

**అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపాం!**

బంగాల్ రైతులు దేశం మొత్తానికి ఆహారం సరఫరా చేస్తున్నారని, కానీ తమ కుటుంబాలను పోషించడానికి వారు కష్టపడుతున్నారని మోదీ అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో 'కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా 52 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం చేస్తున్నామని అన్నారు. తద్వారా అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. "బంగాల్ దేశ ఆర్థిక వ్యవస్థ దిశను నిర్ణయించేది. పారిశ్రామిక అభివృద్ధిలో అగ్రగామిగా ఉండేది. కానీ నేడు ఈ అద్భుతమైన రాష్ట్రం దీనావస్థను చూసి నా మనసు బాధపడుతోంది. 6 దశాబ్దాల బుజ్జగింపు రాజకీయాల కారణంగా బంగాల్‌కు జరిగిన కోలుకోలేని నష్టాన్ని మాటల్లో వ్యక్తపరచలేం. ఓ వైపు యువత ఉపాధి లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తుంది. మరోవైపు రాష్ట్రంలోని మహిళలు తమకు భద్రత లేదని భావిస్తున్నారు. స్వామి వివేకానంద, రిషి అరబిందో కలలు కన్న బంగాల్ నేడు ఓటు బ్యాంకు రాజకీయాలు, హింస, అరాచకత్వంతో నిండిపోయింది" అని మోదీ పేర్కొన్నారు.

అక్రమ చొరబాట్లు, మహిళలపై హింసతో బంగాల్ మునిగిపోయిందని మోదీ ఆరోపించారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో నేడు జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని, పేదల ముఖాల్లో చిరునవ్వులు వికసించాయని అన్నారు. బంగాల్‌లో కూడా ఈ అభివృద్ధి, పురోగతిని తాను తీసుకొస్తానని తెలిపారు. భరతమాత ముద్దుబిడ్డలు కలలు గన్న బంగాల్‌ను పునర్నిర్మిద్దామని పిలుపునిచ్చారు. 2026 నాటికి రాష్ట్రాన్ని వికసిత్ బంగాల్‌గా మారుస్తామని ప్రమాణం చేద్దామని అన్నారు.

"మీకు సేవ చేసే అవకాశం నాకు లభిస్తే ప్రతి క్షణాన్ని మీ ముఖంలో చిరునవ్వు తీసుకురావడానికి ప్రయత్నిస్తాను. అవినీతి నుంచి ప్రజలను విముక్తి చేస్తాను. మహిళల భద్రత కోసం పాటుపడతాను. మన పిల్లలు (బంగాల్ యువత) ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. మత హింసకు గురైన మన శరణార్థ సోదర సోదరీమణులు సీఏఏ ద్వారా పౌరసత్వం పొందుతారు" అని మోదీ స్పష్టం చేశారు.

# దేశంలో తొలి 'కౌంటర్ టెర్రరిజం పాలసీ'

# 'ప్రహార్'తో ఇక ఉగ్రవాదులకు చుక్కలే!

ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్ర హోం శాఖ సిద్ధమైంది. 'ప్రహార్' పేరుతో దేశంలో తొలి ఉగ్రవాద నిరోధక విధానాన్ని (కౌంటర్ టెర్రరిజం పాలసీ) తీసుకొచ్చింది. ఉగ్రవాద సవాళ్లను ఎదుర్కొనే రీతిలో ఈ పాలసీని రూపొందించారు. సీమాంతర ఉగ్రవాదం, సైబర్ దాడులు, డ్రోన్ల దుర్వినియోగం, సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేందుకు ఈ పాలసీని తీసుకొచ్చారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ సోమవారం తన వెబ్‌సైట్‌లో ప్రహార్ డాక్యుమెంట్‌ను అప్లోడ్ చేసింది.




"సీమాంతర ఉగ్రవాదంతో పాటు నేరస్థులైన హ్యాకర్లు, ఇతర దేశాలు సైబర్ దాడుల ద్వారా భారత్‌ను టార్గెట్ చేస్తున్నాయి. భారతదేశం నీరు, భూమి, గాలి ద్వారా ఉగ్రవాద ముప్పులను ఎదుర్కొంటోంది. విద్యుత్, రైల్వేలు, విమానయానం, ఓడరేవులు, రక్షణ, అంతరిక్షం, అణుశక్తితో సహా దేశ ఆర్థిక వ్యవస్థలోని కీలకమైన రంగాలను విదేశీ శక్తులు, ముష్కరుల నుంచి రక్షించే సామర్థ్యాలను అభివృద్ధి చేశాం." అని హోం శాఖ 'ప్రహార్' డాక్యుమెంట్‌లో పేర్కొంది.

**హోంశాఖ డాక్యుమెంట్‌లో కీలక విషయాలు**

"ఉగ్రవాదాన్ని ఓ మతానికి, ప్రాంతానికి, నాగరికతకు భారత్ ఆపాదించబోదు. భారతదేశం అన్ని రకాల ఉగ్రవాదాన్ని ఖండిస్తుంది. నిరంతరం ఉగ్రవాద బాధితులకు అండగా నిలుస్తుంది. ప్రపంచంలో హింసకు ఎటువంటి చోటు లేదని నమ్ముతుంది. ఈ క్రమంలో జీరో టాలరెన్స్ విధానాన్ని అనుసరిస్తుంది. సరిహద్దు అవతల నుంచి చేసే స్పాన్సర్డ్ టెర్రరిజం భారత్‌పై చాలా కాలంగా ప్రభావం చూపుతోంది. జిహాదీ టెర్రర్ గ్రూపులు, వారికి సంబంధించిన సంస్థలు దేశంలో దాడులకు ప్రణాళికలు వేసి అమలు చేస్తూనే ఉన్నాయి." అని హోం శాఖ డాక్యుమెంట్‌లో వెల్లడించింది.

**'విదేశాల నుంచి ముష్కరులు కుట్రలు'**

ఆల్‌ఖైదా, ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా (ఐఎస్ఐఎస్) వంటి టెర్రర్ గ్రూప్స్ గురించి కూడా ఈ పాలసీలో కేంద్ర హోం శాఖ ప్రస్తావించింది. ఈ టెర్రర్ గ్రూపులు స్లీపర్ సెల్స్ ద్వారా భారత్‌లో హింసను ప్రేరేపించడానికి ప్రయత్నించాయని పేర్కొంది. విదేశాల నుంచి పనిచేస్తున్న ముష్కరులు దేశంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి కుట్రలు పన్నారని స్పష్టం చేసింది. పంజాబ్, జమ్మూకశ్మీర్ లాంటి రాష్ట్రాల్లో ఉగ్ర సంస్థలు డ్రోన్లు వాడి తమ నెట్‌వర్క్‌ను పెంచే ప్రయత్నం చేస్తున్నాయని వెల్లడించింది.

"డిజిటల్ టెక్నాలజీని టెర్రరిస్టులు వాడుతున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, ఇన్‌స్టంట్ మెసేజింగ్ అప్లికేషన్‌లు, ఎన్‌క్రిప్షన్ టూల్స్, డార్క్ వెబ్, క్రిప్టో వాలెట్‌లను ఉగ్రవాద ప్రచారం, నిధులు, కార్యాచరణ మార్గదర్శకత్వం కోసం ఉపయోగిస్తున్నారు. ముష్కరులు వాడే జదీ=చీజుణ (కెమికల్, బయోలాజికల్, రేడియోలాజికల్, న్యూక్లియర్, ఎక్స్‌ప్లోజివ్, డిజిటల్) వంటి వాటిని యాక్సెస్ చేయడం ఉగ్రవాద నిరోధక (కౌంటర్ టెర్రరిజం) ఏజెన్సీలకు ఒక సవాల్‌గా మిగిలిపోయింది. దేశం గాలి, భూమి, నీటి ద్వారా ప్రమాదాలను ఎదుర్కొంటోంది. "అని హోం శాఖ 'ప్రహార్' డాక్యుమెంట్‌లో పొందుపర్చింది.

ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విధానంలో భాగంగా కేంద్ర హోంశాఖ ఓ రోడ్‌మ్యాప్‌ను సైతం రూపొందించింది. నేరస్థులపై కేసులను బలంగా నమోదు చేసేందుకు ఎఫ్ఐఆర్ నమోదు నుంచి దర్యాప్తు జరిగే వరకు ప్రతి దశలోనూ లీగల్ నిపుణుల సలహా తీసుకోవాలని పేర్కొంది. దేశ యువతను ఉగ్ర గ్రూపులు రిక్రూట్ చేసుకుంటున్నాయని, అలాంటి వ్యక్తులపై న్యాయపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. తీవ్ర హింసకు పాల్పడినా, యువతను ప్రలోభ పెట్టినా ఆ తర్వాత జరిగే పరిణామాల గురించి ఎన్జీఓలు, మతపరమైన నాయకులకు వివరించనున్నట్లు తెలిపింది. భద్రతా సమస్యలను ఓ సహకార పద్ధతిలో, సాంకేతికంగా, కమ్యూనిటీ స్థాయిలో పరిష్కరించే రీతిలో సూచనలు చేస్తూ ప్రహార్ డాక్యుమెంట్‌ను తీసుకొచ్చారు.

**ప్రహార్ లక్ష్యాలు ఏంటంటే?**

దేశ పౌరులను రక్షించడానికి ఉగ్రవాద దాడులను నివారించడం

కేంద్ర, రాష్ట్ర సంస్థల మధ్య సమన్వయాన్ని తేవడం

చట్టపరమైన విధానాలను పాటిస్తూ మానవ హక్కులను కాపాడడం

ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే పరిస్థితులను అరికట్టడం (తగ్గించడం)

అంతర్జాతీయంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి ప్రపంచ భాగస్వాములతో కలిసి పనిచేయడం

# లంచం, అవినీతే సీఎం అసలైన స్నేహితులు'- స్టాలిన్‌పై విజయ్ ఫైర్

తమిళనాడు రాజకీయాల్లో ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ, నటుడిగా స్టార్‌డమ్ సాధించి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్ అధికార పార్టీ డీఎంకేను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్?పై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తూ, ఆయన అసలైన స్నేహితులు లంచం, అవినీతి, స్వార్థ రాజకీయాలేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. వెల్లూరులో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన విజయ్, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రచారం పూర్తిగా నాటకమని అన్నారు. "రాష్ట్రాన్ని సూపర్‌స్టార్ స్టేట్ చేశామని చెబుతున్నారు. కానీ ప్రజల జీవన స్థాయిలో మార్పు ఎక్కడుంది?" అంటూ ప్రశ్నించారు. తమిళనాడు గతంలో నిజమైన అభివృద్ధిని చూసిందంటే అది కామరాజ్, అన్నాదురై, ఎంజీఆర్ వంటి మహానేతల కాలంలోనేనని గుర్తుచేశారు.

**చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయంటూ!**

ఆ రోజుల్లో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగేదని, ఇప్పుడు మాత్రం ప్రచారం, రాజకీయ లాభాలే ముఖ్యమైపోయాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని ఉల్టా మోడల్ గవర్నమెంట్, స్టాండ్‌అప్ కామెడీ ప్రభుత్వం అంటూ ఎద్దేవా చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావని, చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయని విజయ్ పేర్కొన్నారు. "ఈసారి అందరూ కలిసి నన్నే లక్ష్యంగా చేసుకున్నారు. అయినా ప్రజలే నా బలం" అన్నారు. అసలు పోరు తన పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) డీఎంకే మధ్యేనని స్పష్టం చేశారు. "తమిళనాడు అంటే విజయ్- విజయ్ అంటే తమిళనాడు" అంటూ భావోద్వేగ వ్యాఖ్యలు చేసిన ఆయన, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు. స్టాలిన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ కాగితాలకే పరిమితమ య్యా యని, పేదల సమస్యలు అలాగే ఉన్నాయని ఆరోపించారు. టీవీకే అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వెళ్లి ప్రజలను స్వయంగా కలుస్తానని హామీ ఇచ్చారు. ప్రతి పౌరుడి సమస్యను వినిపించి పరిష్కారం చూపుతానన్నారు. ప్రజల ఓటు హక్కు పవిత్రమని, ఎవరూ దాన్ని లాక్కోలేరని స్పష్టం చేశారు. తమ పార్టీ ఎన్నికల గుర్తు విజల్?కు ఓటు వేయాలని కార్యకర్తలు, అభిమానులను కోరారు. "మా ఓటు, మా హక్కు" అంటూ నినాదాలు చేశారు.



**రాజకీయాల్లో ఆసక్తి**

ఇదిలా ఉండగా, రాష్ట్ర రాజకీయాల్లో ప్రధానంగా అధికార డీఎంకే కూటమి, ప్రతిపక్ష అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం (ఏఐఏడీఎంకే) ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి మధ్య పోటీ నెలకొంది. ఎన్డీఏలో భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర పోషిస్తోంది. ఇక డీఎంకే కూటమిలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సహా పలు పార్టీలు భాగస్వాములుగా ఉన్నాయి. ఈ రాజకీయ సమీకరణాల మధ్య విజయ్ పార్టీ టీవీకే కొత్త శక్తిగా రంగప్రవేశం చేయడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సినీ కెరీర్‌కు గుడ్‌బై చెప్పి పూర్తిస్థాయిలో రాజకీయాలపై దృష్టి పెట్టిన విజయ్, యువత మరియు అభిమానుల మద్దతుతో ముందుకు సాగుతున్నారు. ఆయన సభలకు భారీగా జనసందోహం తరలివస్తుండటం రాజకీయ వర్గాల్లో ఇపప్డు చర్చనీయాంశమవుతోంది. అధికార పార్టీపై నేరుగా దాడి చేస్తూ, ప్రజలతో భావోద్వేగ అనుబంధం పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి, విజయ్ వ్యాఖ్యలతో తమిళనాడు రాజకీయాల్లో వేడి మరింత పెరిగింది. డీఎంకే ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేస్తూ, ప్రత్యామ్నాయ నాయకత్వంగా తనను ప్రజలకు పరిచయం చేసుకుంటున్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ వ్యాఖ్యలు ఎంత మేర ప్రభావం చూపుతాయో, టీవీకే ఎంత వరకు ప్రభావం చూపగలదో ఎన్నికల ఫలితాలే తేల్చనున్నాయి.

# గౌరెల్లి ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**హైదరాబాద్ :** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ అనుమతులు త్వరలోనేచట్టపరమైన అవంతారాలను అధిగమిస్తాంన్యాయపరమైన చిక్కుల పరిష్కారానికి ప్రక్రియ మొదలు పెట్టాం.భూసేకరణ ప్రక్రియ వేగవంతం చెయ్యాలిరైతులకు న్యాయపరమైన చెల్లింపులుజూన్ 2 కు ముందే భూసేకరణకు నిధులుకెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డికాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యత క్రమంలో నిర్మించే ప్రాజెక్టులలో గౌరెల్లి ప్రాజెక్టు ముఖ్యమైనదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.లక్షా6 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే లక్ష్యంతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు పర్యావరణ అనుమతులుతో పాటు న్యాయపరమైన చిక్కులు ఏర్పడడంతో పనులు మందగించాయన్నారు.అయితే అటువంటి అవంతారాలను అధిగమించి త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన సుస్పష్టం చేశారు.సిద్దిపేట జిల్లా అక్కనపెట మండలంలోని గౌరెల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు పురోగతిపై సోమవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్ర నీటిపారుదల శాఖా సలహాదారుడు ఆదిత్య దాస్ నాథ్,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు,ఇ. ఎన్.సి జెనరల్ రమేష్ బాబు లతో పాటు కరీంనగర్, హనుమకొండ,సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. వరద కాలువ ద్వారా వచ్చే నీటితో సిద్దిపేట జిల్లా అక్కనపేట మండలం గౌరెల్లి గ్రామంలో 1.41 టి.యం.సిల నీటితో ఈ రిజర్వాయర్ నిర్మాణం ప్రతిపాదించగా అంచనాలు సవరించి 8.23 టి.యం.సి ల సామర్ధ్యానికి పెంచి అదనపు ఆయాకట్టు సేద్యంలోకి తేవాలి అన్నది రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి సవరించిన ప్రతిపాదనలు ప్రభుత్వం ముందు పెట్టమన్నారు.అయితే అదే సమయంలో భూసేకరణ విషయంలో రైతులకు అందించే చెల్లింపులు న్యాయబద్ధంగా ఉండడంతో పాటు సకాలంలో నిధుల మంజూరుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన వెల్లడించారు.గౌరెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణకు అవసరమైన నిధులను జూన్ 2 ముందే విడుదల చేస్తామని అందుకు సంబంధించిన ప్రక్రియను సకాలంలో పూర్తి చేయలని ఆయన కరీంనగర్, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.న్యాయపరమైన అంశాలను ఎదుర్కొంటున్న గౌరెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన కేసు మరో రెండు రోజుల్లో విచారణకు రానున్న సందర్భంలో చిక్కులను అధిగమించెందుకు అవసరమైన వ్యూహం తో సిద్ధంగా ఉండాలని సమీక్షలో పాల్గొన్న అడ్వకేట్ జెనరల్ ను ఆయన ఆదేశించారు.అనేక ఆవాంతరాలతో అర్ధాంతరంగా నిలిచి పోయిన గౌరెల్లి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు అన్నివైపులా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.ఇక పై నిధుల కేటాయింపులలో కుడా ఎటువంటి అలసత్వానికి అవకాశం లేకుండా ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటు త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.ఇదే సమీక్షలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు నిరంతరం ఒత్తిడి పెంచుతున్నామని అందుకు సంబంధించిన భూసేకరణను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నిర్దేశించిన రీతిలో దేవాదుల,గౌరెల్లి తో సహా నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణను పూర్తి చేయాలన్నారు.పట్టణీకరణ వేగవంతంగా పెరుగుతున్న నేపద్యంలో భూముల ధరలు పెరగడంతో రైతులు పెద్ద మొత్తంలో నష్టపరిహారం కోరుకుంటున్నారని అందుకు సంబంధించిన విధాన నిర్ణయాలు న్యాయపరంగా తీసుకోవాలని సూచించారు.గౌరెల్లి ప్రాజెక్టు పనులు వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖా సలహాదారు ఆదిత్య దాస్ నాథ్ కు సూచించారు.

# రాజ్యసభ ఎన్నికల బరిలో బీఆర్ఎస్ పార్టీ మారిన ఎమ్మెల్యేలే టార్గెటా ?



**హైదరాబాద్ :** తెలంగాణలో వచ్చే ఏప్రిల్ 9వ తేదీతో ఇద్దరు రాజ్య సభ సభ్యుల టర్మ్ ముగుస్తుంది. బిఆర్ఎస్ రాజ్యసభ ఫ్లోర్ లీడర్ కె.ఆర్.సురేష్ రెడ్డి, కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ అభిషేక్ సింగ్వీల పదవీకాలం ముగుస్తోంఇ. దీంతో ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ రిలీజ్ చేసింది. అయితే రాజ్యసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పోటీ చేస్తుందా లేదా అనే చర్చ పొలిటికల్ సర్కిల్స్ లో జరుగుతోంది.ఇక సంఖ్యా బలం ప్రకారం రెండు రాజ్యసభ స్థానాలు కాంగ్రెస్ పార్టీకి దక్కే అవకాశం ఉంది.ఒక వేళ పోటీ చేయాలని అనుకుంటే గులాబీ పార్టీ వ్యూహం ఎలా ఉంటుంది అనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలో ఉన్న సంఖ్యా బలం ప్రకారం ఒక్కో రాజ్యసభ సీటుకు 41 మంది ఎమ్మెల్యేల ఓట్లు కావాలి. అయితే బీజేపీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు ఓటింగ్ కు దూరంగా ఉంటే ఒక్కో రాజ్యసభ సీటుకు 38 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం అనే ఈక్వేషన్స్ తెరపైకి వచాయు.ఇక అధికార కాంగ్రెస్ పార్టీకి 66 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. సీపీఐ ఎమ్మెల్యే ఒకరు,ఎంఐఎంకు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు మద్దతు తెలిపితే హస్తం పార్టీ బలం 74 కు చేరుతుంది.దీంతో నేరుగా రెండు రాజ్యసభ స్థానాలను గెలుచుకోవాలంటే ఇంకో ఇద్దరు ఎమ్మెల్యేల ఓట్లు కాంగ్రెస్ పార్టీకి పడాలి. లేకపోతే రెండవ ప్రాధాన్యత ఓట్లను లెక్కించాల్సి ఉంటుంది. ఒక వేళ రాజ్యసభ ఎన్నికలు జరిగితే బిఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ అభ్యర్థులకు సెకండ్ ప్రయారిటీ ఓటు వేస్తారా అనే దానిపై సస్పెన్స్ నెలకొంది. బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలను గెలిచింది.ఇద్దరు ఎమ్మెల్యేలు మరణించారు. ఉప ఎన్నికల్లో రెండు స్థానాల్లో కాంగ్రెస్ గెలిచింది.ఆ తర్వాత పది మంది ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బిఆర్ఎస్ బలం 27 కు చేరింది ఇక పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. మరోవైపు పది మంది ఎమ్మెల్యేలపై బిఆర్ఎస్ సుప్రీంకోర్టులో అనర్హత పిటీషన్ వేసింది.స్పీకర్ విచారణ చేపట్టి ఏడుగురు ఎమ్మెల్యేలకు క్లిన్ చిట్ ఇచ్చారు. మరో ముగ్గురు ఎమ్మెల్యేలపై తన నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలను ఇరుకున పెట్టే విధంగా రాజ్యసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ తమ అభ్యర్థిని పోటీలో పెట్టే అవకాశం లేకపోలేదని తెలుస్తోంది. రాజ్యసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ తమ అభ్యర్థిని బరిలోకి దింపితే పార్టీ తరపున విప్ జారీ చేయాల్సి ఉంటుంది.కానీ ఒకవేళ విప్ ను ధిక్కరించినా ఆ ఎమ్మెల్యేపై వేటు పడే అవకాశం లేదు. కానీ పార్టీ తరపున రాజ్యసభ ఎన్నికల పోలింగ్ ఏజెంట్ కు చూపించి ఎమ్మెల్యేలు తమ ఓటు వేయాల్సి ఉంటుంది.దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఎవరికి ఓటు వేశారో గులాబీ పార్టీ తెలుసుకునే అవకాశం ఉంటుంది.ఎమ్మెల్యేలపై వేటు వేయాలని డిమాండ్ చేస్తున్న బిఆర్ఎస్ ఈ అంశాన్ని న్యాయస్థానాల్లో వాడుకోవచ్చని గులాబీ పార్టీ భావిస్తోంది. ఇక విప్ జారీ చేస్తారు. కాబట్టి పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజ్యసభ ఎన్నికల ఓటింగ్ లో పాల్గొనాల్సి ఉంటుంది. మొత్తానికి రాజ్యసభ ఎన్నికల్లో గులాబీ పార్టీ తరపున అభ్యర్థిని కేసీఆర్ పోటీలో ఉంచుతారా లేదా అనేది చూడాలి.

## కాంగ్రెస్‌కు శాపంగా మారుతున్న మజ్లీస్

**హైదరాబాద్ :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పార్టీ జోష్ మీదుంది. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత స్వయంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు ట్విట్టర్ ద్వారా అభినందనలు తెలిపారు. అంతేకాదు తెలంగాణ ముఖ్యనేతలందరినీ ఢిల్లీకి పిలుపించుకుంది హైకమాండ్. రాష్ట్ర మంత్రులందరితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ జాతీయ నాయకత్వాన్ని కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యనేతలతో రాహుల్ గాంధీ చేసిన కామెంట్స్ ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చనీయాంశంగా మారాయి.రాష్ట్ర ప్రభుత్వ పనితీరును అభినందిస్తూనే.. కొన్ని హెచ్చరికలు జారీ చేశారట. ముఖ్యంగా పొలిటికల్‌గా వేసే అడుగుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారట. మరీ ముఖ్యంగా ఎంఐఎం విషయంలో కేర్ ఫుల్‌గా ఉండాలని చెప్పారట. ఆల్ ఆఫ్ సడెన్‌గా రాహుల్ గాంధీ ఈ కామెంట్స్ చేసే సరికి తెలంగాణ రాష్ట్ర నేతల నోట మాట రాలేదట. ఈ సందర్భంగా ఒకరిద్దరు మంత్రులు కలుగజేసుకొని..సర్..స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి వస్తుందని వివరించబోయారట. వెంటనే పార్టీ ఏఐసీసీ చీఫ్ ఖర్గే కలుగజేసుకొని.. మేము చెప్పేది అర్థం చేసుకోండి..అయినా ఈ విషయంపై తర్వాత మరోసారి వివరంగా చర్చిద్దామంటూ విషయాన్ని అంతటితో క్లోజ్ చేశారట.ఎంఐఎం విషయంలో రాహుల్ పర్టిక్యులర్‌గా మాట్లాడే సరికి తెలంగాణ నేతలు ఒక్కసారిగా సైలెంట్ అయిపోయారట. తెలంగాణలో చాలా చోట్ల దాదాపు 30 నుంచి 40 నియోజకవర్గాల్లో ముస్లిం ఓటర్లు డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా ఉన్నారు. దీంతో ముస్లిం వర్గాన్ని పోలరైజ్ చేయగలిగిన ఎంఐఎంతో ఫ్రెండ్లీగా ఉంటే.. పొలిటికల్‌గా కలిసి వస్తుందనేది తెలంగాణ కాంగ్రెస్ నేతల ఆలోచనగా ఉంది. మొన్నటి జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాస్త కలిసొచ్చిందని భావిస్తున్నారు. నిజామాబాద్‌లో ఎంఐఎంతో కలిసి మేయర్ పీఠాన్ని దక్కించుకున్నారు.గద్వాల్ మున్సిపాలిటీతో మరికొన్ని చోట్ల ఎంఐఎం మద్దతు తీసుకొని మున్సిపాలిటీలను హస్త గతం చేసుకుంది కాంగ్రెస్ పార్టీ. ఇదే దోస్తీ మునుముందు కూడా కంటిన్యూ చేస్తే..రాజకీయంగా మరింత లాభం ఉంటుందని రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. కానీ రాహుల్ గాంధీ ఆలోచన మాత్రం అందుకు భిన్నంగా ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఎంఐఎం మొన్నటి వరకు తెలంగాణ వరకు మాత్రమే పరిమితమైన పార్టీ. ఇప్పుడు దేశంలో ఇతర రాష్ట్రాల్లో కూడా పోటీకి నిలుస్తోంది. ఎంఐఎం పోటీ చేస్తుండటంతో ముస్లిం ఓటు బ్యాంకు చీలిపోతుంది. ముస్లిం ఓటర్లు చాలా చోట్లా ఎంఐఎం పక్షాన నిలుస్తున్నారు. అయితే దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ముస్లింలు కాంగ్రెస్‌కు సానుకూలంగా ఉంటూ..ఎన్నికల్లో మద్దతుగా నిలుస్తున్నారు. అలాంటి ముస్లిం ఓటు బ్యాంక్..ఈ మధ్య ఎంఐఎం పోటీలో నిలుస్తుండటంతో వారంతా కాంగ్రెస్ నుంచి దూరమవుతున్నారు.మహారాష్ట్ర, బిహార్, ఉత్తరప్రదేశ్, కర్నాటక, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఎంఐఎం పోటీతో కాంగ్రెస్‌కు పొలిటికల్‌గా భారీ నష్టం జరిగిందన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఎంఐఎం పోటీ బరిలో ఉన్నచోట్ల మెజారిటీ హిందువులు బీజేపీవైపు మొగ్గు చూపుతున్నారట. దీంతో ఎంత బలంగా పోరాడినా కాంగ్రెస్‌కు పాజిటివ్ రిజల్ట్స్ రావడం లేదంటున్నారు. ఎంఐఎం.. ఓట్లు చీలుస్తుండటంతో బీజేపీకి మేలు జరుగుతుందని..అందుకే ఎంఐఎం విషయంలో సాఫ్ట్ కార్నర్ వద్దని చెబుతున్నారట రాహుల్.తెలంగాణలో కూడా ఎంఐఎం మొన్నటి వరకు ఓల్డ్ సిటీకి మాత్రమే పరిమితమై ఉండేది. కానీ ఈ మధ్య ముస్లిం డామినేషన్ ఉన్న ప్రాంతాల్లో కూడా బరిలో నిలుస్తుంది. మున్సిపల్ ఎన్నికల్లో చాలా చోట్ల ఎంఐఎం పోటీ చేసింది. ఎంఐఎం ఎక్కడ ఎక్కువ పోటీ చేస్తుంటే..అక్కడ బీజేపీ అంత బలంగా నిలదొక్కుకుంటుంది. నిజామాబాద్‌లో మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ, ఎంఐఎం మధ్య పోటీ ఏర్పడింది. మొదటి ఒకటి, రెండు స్థానాల్లో ఈ రెండు పార్టీలే నిలిచాయి. ఎంఐఎం ఆఖరికి మారుమూల ప్రాంతాలకు కూడా విస్తరిస్తుండటంతో రాహుల్ గాంధీ ఆందోళన చెందుతున్నారట.

## దశదినకర్మలో సావిత్రమ్మకు నివాళ్ళు..

కుటుంబానికి ధైర్యం చెప్పిన మైనంపల్లి హనుమంతరావు..



**రామాయంపేట,ఫిబ్రవరి23(సూర్య రేఖ) :** ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టి రాజు తల్లి సావిత్రమ్మ దశదినకర్మ కార్యక్రమం ఆదివారం భావోద్వేగ వాతావరణంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కుటుంబాన్ని పరామర్శించి సావిత్రమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఆమె మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. సావిత్రమ్మ తన కుటుంబానికి మార్గదర్శకురాలిగా,గ్రామ సమాజానికి ఆదర్శవంతురాలిగా నిలిచారని ఆయన పేర్కొన్నారు."తల్లిని కోల్పోవడం ఏ కుటుంబానికైనా తీరని లోటు.ఆమె ఆశయాలు,విలువలు బలంగా నిలుస్తాయంటూ కుమారులైన కాంగ్రెస్ నాయకులు అక్షయ్ రాజులకు ఓదార్పు మాటలు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి,కౌన్సిలర్ గజవాడ నాగరాజు,పోచమ్మల గణేష్,కౌన్సిలర్ రంజిత్,మాజీ కౌన్సిలర్ దేమే యాదగిరి,ఝాన్సీ లింగాపూర్ సర్పంచ్ మానగల రామకృష్ణయ్య,రాధాకిషన్,కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మల్లవజ్జల విజయానంద్ ఎన్నిక

శ్రీ గాయత్రి హైస్కూల్ ఉపాధ్యాయుల ఘన సన్మానం





**రామగుండం,ఫిబ్రవరి23(సూర్య రేఖ) :** తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రముఖ సామాజిక,రాజకీయ విశ్లేషకులు ,విద్యావేత్త శ్రీ మల్లవజ్జల విజయానంద్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు .హైదరాబాద్‌లో నిర్వహిం చిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి,రాష్ట్ర పునర్నిర్మాణం కోసం నిరంతరం పరితపించే విజయానంద్ నిబద్ధతను గుర్తించి ఈ కీలక బాధ్యతను అప్పగించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా గోదావరిఖనిలోని శ్రీ గాయత్రి హైస్కూల్ ఉపాధ్యాయ బృందం ఆయనను ఘనంగా సన్మానించారు.విద్యా రంగంతో పాటు సామాజిక రంగంలో ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ,రాష్ట్ర స్థాయి పదవికి ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.తెలంగాణ అస్తిత్వాన్ని,అభివృద్ధిని ఆకాంక్షించే వికాస సమితిలో విజయానంద్ ఈ బాధ్యత చేపట్టడం వల్ల రాబోయే రోజుల్లో సంస్థ మరింత బలోపేతం అవుతుందని పలువురు ఉద్యమకారులు, మేధావులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కల్లూరు మున్సిపాలిటీ స్వతంత్ర అభ్యర్థి కౌన్సిలర్ రాంబాబుకు ఘనసన్మానం



**ఖమ్మం,ఫిబ్రవరి23(సూర్య రేఖ) :** ఇటీవల జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన అంబేద్కర్నగర్ కు చెందిన ఉబ్బన రాంబాబుకు అంగన్ వాడీ సెంటర్లో ప్రత్యేక సన్మానంను ఘనంగా నిర్వహించారు .ఇటీవల మున్సిపాలిటీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించి మొదటి కల్లూరు మున్సిపాలిటీ చరిత్రలో గెలుపొందిన 16 వార్డు కౌన్సిలర్ ఉబ్బన రాంబాబుని,అంబేద్కర్ నగర్ కు చెందినచిరు ఉద్యోగులు ప్రేమతో సన్మానించి అంబేద్కర్ నగర్ ను తీర్చిదిద్దాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.అంబేద్కర్ నగర్ ను అభివృద్ధిలో ముందు ఉంచాలని హయాంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయి దయానంద పేరు చిరస్థాయిగా నిలిచిపోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో అంబేద్కర్ నగర్ చెందిన అంగన్వాడీ సిబ్బంది,ఆశా,చిరు ఉద్యోగులు చిరు వ్యాపారులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 2027లో జనగణన ప్రక్రియ

-మొదటిపేజీ తరువాయి

ఫిబ్రవరిలో చేపడతారు. నిర్ణిత షెడ్యూల్ ప్రకారం తొలి విడత జరిగే ఇండ్ల గణన (హౌజ్ లిస్టింగ్ ఆపరేషన్) రాష్ట్రంలో మే 11వ తేదీన ప్రారంభించి జూన్ 9 వరకు చేపట్టేందుకు ఏర్పాట్లు చేసినట్లు చీఫ్ సెక్రెటరీ రామకృష్ణరావు వివరించారు. హౌజ్ లిస్టింగ్?కు కేంద్రం నిర్దేశించిన 34 ప్రశ్నల నమూనాను వివరించారు. రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జన గణన ప్రక్రియలో పాలుపంచుకుంటారు. భూసేకరణ, భూముల కేటాయింపులు, ఉద్యోగాల భర్తీ, రైతు భరోసా నిధుల విడుదలపై కూడా కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. 5 సాగునీటి ప్రాజెక్టులకు సవరించిన అంచనాలపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగుల ఆరోగ్య పథకం, యంగ్ ఇండియా స్కూళ్లకు భూముల కేటాయింపుపై, ధాన్యం సేకరణపైనా కేబినెట్‌లో చర్చించనున్నట్లు సమాచారం.

# ఉప్పల్ లోని గాంధీనగర్ మార్కెట్ బస్తీలో రజితపరమేశ్వర్ రెడ్డి విస్తృత పర్యటన..





**ఉప్పల్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)**ఉప్పల్ డివిజన్ లోని గాంధీనగర్ లో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి,లు సోమవారం విస్తృతంగా పర్యటించారు.కమ్యూనిటీ హాల్, మరి యు రోడ్డు సమస్యల గురించి కాలనీ వాసులు పరమేశ్వర్ రెడ్డికి వివరించారు.సకాలంలో రోడ్డు సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారు లకు పరమేశ్వర్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్, బజారు జగన్నాథ్ గౌడ్,ఈగ అంజయ్య ముది రాజ్, లింగంపల్లి రామకృష్ణ, హనుమంత్ రెడ్డి, బూసం రఘునాథ్ రెడ్డి, అమర్నాథ్, సోన్నెలా బాల్ రాజ్,జీయగూడెం అబ్రహం, నర్సింగ్, అలుగుల అనీల్ కుమార్ ,బకారం అరుణ్,అల్వల భాస్కర్, తోకట రాజు, పూజారి హనుమంత్,మశెట్టి రాగవే ందర్, జనగామ రామకృష్ణ, ప్రశాంత్ రెడ్డి, విజ య్ కుమార్,సిల్వరు ప్రెమ్ కుమార్, నోముల సురేష్, సాయిరెడ్డి,భారత్, దేవరాజ్, మనోజ్, బాషా, సుధాకర్,ప్రకాష్,భాస్కర్, అజయ్, ప్రభా కర్,ప్రత్యుష్,క్రాంతి,సోన్నెలా అశ్వి ని, అంబికా మల్లేశ్వరి,నర్సమ్మ,సత్యమ్మ, హేమ లత, గీత, , మహేశ్వరి, కమలమ్మ, భాగ్యమ్మ సరిత,లక్ష్మమ్మ ,సంధ్యా, లలిత తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ప్రజల గొంతుకగా నిలవాలి..





తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరం ఫౌండర్,చైర్ పర్సన్డాక్టర్.వ్యాసభట్ శ్రీవాణిచౌదరి

ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఘన సన్మానం..

**ఉప్పల్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** ఉప్పల్ వీడియోక్లబ్(ప్రింట్&ఎలక్ట్రానిక్ మీడియా) నూత న కమిటీ కార్యవర్గ సభ్యులు తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిక్ ఫోరం ఫౌండర్,చైర్ పర్సన్ డాక్టర్. వ్యాసభట్ శ్రీవాణి చౌదరిను ఉప్పల్ మీడియా క్లబ్ అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో కమిటీ ప్రతినిధు లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమె నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సంద ర్భంగా డాక్టర్. వ్యాసభట్ శ్రీవాణి చౌదరి మాట్లా డుతూ.. ."సమాజంలో ప్రజలకు నిజమైన సమా చారం చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకం..ప్రజా సమస్యలను నిష్పక్షపాతం గా వెలుగులోకి తీసుకువచ్చి,ప్రజల గొంతుకగా నిలబడాల్సిన బాధ్యత మీడియాపై ఉంది. ఉప్పల్ ప్రింట్&ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీ సభ్యులు సామాజిక బాధ్యతతో, ప్రజా ప్రయోజ నాల కోసం పనిచేయాలని ఆకాంక్షి స్తున్నాను. ప్రజల సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమా లపై అవగాహన కల్పించడంలో మీడియా సహకారం చాలా అవసరం..ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించి మీడియా ప్రతినిధులు ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా సహకరించాలని కోరుకుం టున్నాను. ఉప్పల్ ప్రింట్&ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ చేసే మంచి కార్యక్రమాలకు నా పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది"అని తెలిపారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో మెరిసిన పోలీస్ క్రీడాకారులు..

అభినందించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ గ్రౌండ్స్‌లో హోరాహోరీగా నిర్వహించబడిన క్రీడోత్సవాలు రెండు రోజుల క్రితం ముగిశాయి.ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అభినందించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరై,పతకాలు సాధించిన క్రీడాకారులను వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర స్థాయి లో ప్రతిభ కనబరిచినందుకు క్రీడాకారులను అభినందించారు .క్రీడలకు సమయం కేటాయించే పోలీస్ అధికారులకు పూర్తి స్థాయి సహకారం అందించబడుతుందని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి శాఖకు మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. క్రీడల్లో విజయం సాధించడం క్రమశిక్షణ, సమన్వయం నిరంతర సాధన వల్లే సాధ్యమని పేర్కొంటూ,శాఖ తరఫున క్రీడాకారు లకు అన్ని విధాల మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని,విధి నిర్వహణలో క్రీడాస్ఫూర్తి ఎంతో అవసరమని తెలిపారు.4వ తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ మీట్-2026లో కాళేశ్వరం జోన్ నుండి 150 మంది పాల్గొనగా, అందులో 30మంది క్రీడాకారులు 23పతకాలు సాధించారు .అందులో బంగారు పతకాలు7,వెండి పతకాలు8,కాంస్య పతకాలు 8ఉన్నాయి. రామగుండం పోలీస్ కమిష నరేట్‌కు చెందిన 15మంది క్రీడాకారులు ,ములుగు జిల్లా నుండి 5మంది,కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి 6మంది,జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి 4మంది పతకాలు సాధించారు.ఈ కార్యక్రమం లో అదనపు డీసీపీ (అడ్మిన్)కె .శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్,ఏవో శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ కృష్ణ, ఆర్ఐలు శేఖర్, పెద్దన్న ,సీసీ హరీష్,తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్




**ఖమ్మం, ఫిబ్రవరి23(సూర్యరేఖ)** కల్లూరు మండ లం -తెలగరం గ్రామానికి చెందిన నీలం రామా రావు-సత్యవాణి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయుకు లు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి, చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరవత్ మెహన్ నాయక్, కల్లూరు కెన్ డెవల ప్మెం ట్ చైర్మన్ కాస్త్రాల నరేంద్ర, కల్లూరు మండ లం కాంగ్రెస్ నాయు కులు పసుమర్తి చంద్ర రావు, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయుకులు, కార్యకర్తలు ,గ్రామ నాయుకులు, తదితరు లు పాల్గొన్నారు.

## గాంధారి పట్టణంలో శ్రీమల్లికార్జునస్వామి 3వ వార్షికోత్సవ వేడుకల్లో

పాల్గొన్న ఎమ్మెల్యే మదన్మోహన్




**సదాశివనగర్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** గాంధారి పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నిండిన శ్రీశ్రీశ్రీ మల్లికార్జునస్వామి వారి 3వవార్షికోత్సవ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ పవిత్ర వేడుకకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యేమదన్మోహన్ హాజరైనారు.వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు .ఆలయ అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి ఆశీర్వాదాలు స్వీకరించి,ప్రజల సుఖసంతోషాలు,శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు.అనంతరం వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన సాంప్రదాయ బుర్రకథ కార్యక్రమాన్ని వీక్షించి కళాకారులను అభినందించారు .భక్తుల సమక్షంలో జరిగిన ఈ ఉత్సవం భక్తి భావనతో నిండి,గాంధారి పట్టణంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు మరియు సదాశివనగర్ ఎంపిడిఓ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్లోని బీరప్పగడ్డలో సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన

మాజీ కార్పొరేటర్ బన్నాలగీత




**ఉప్పల్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ సోమవారం డివిజన్లోని బీరప్పగడ్డ లక్ష్మీనరసింహ ఆలయం ఎదురుగా ఉన్న వీధులలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు.అనంతరం గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. .డివిజన్లోని అన్ని ప్రాంతాలలో మంజూరైన సిసి రోడ్డు పనులను దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని,పెండింగ్ లో ఉన్న మంజూరు కావలసిన మిగతా పనులను కూడా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని తెలుపుతూ,సిసి రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు నిర్మాణ సమయంలో తప్పకుండా సిసి రోడ్డు పనులను పర్యవేక్షించాలని అన్నారు. కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల రెడ్డి, కోకొండ జగన్,గోవు ఆనంద్, ఇంద్రసేనారెడ్డి,బాలు,బస్తీ వాసులు బాలరెడ్డి, భాస్కర్ రెడ్డి,చంద్రమౌళి,లక్ష్మమ్మ,పార్వతమ్మ,రేణుక, సుజాత, వనజ, సరస్వతి,బాలు,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ లో పారిశుద్ధ్యం,వీధిదీపాలు,రోడ్ల సమస్యలను పరిష్కరించండి..

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అసోసియేషన్ ప్రతినిధులు

**ఉప్పల్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** మల్కాజ్గిరి కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ (పారిశుద్ధ్యం&రవాణా)సీ.ఎన్.రఘు ప్రసాద్ కు అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు .ప్రతి సోమవారం కమీషనర్ ఆఫీసులో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న వినతులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తున్న అధికారుల సమక్షం లో సోమవారం సభ్యులు లేఔట్ లో ఉన్నటువంటి సమస్యలు పారిశుధ్యం రోడ్లపై ఎక్కడికక్కడ చెత్త పేరుకు పోయి తద్వారా విపరీతమైన దోమల బెడదతో నివాసతులు విపరీతమైన ఇబ్బందులు పడుతూ. ..డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల బారిన పడుతున్నారని అదనపు కమిషనర్ కు వివరించారు. అదేవిధంగా లేఔట్ లో వీధిదీపాలు లేక రాత్రి సమయంలో ప్రతిరోడ్లో మద్యం సేవిస్తూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ,లేఔట్ లో ప్రతి రోడ్డు గుంతల మయంగా తయారై వాహనదారులు నరకయాతన అనుభవిస్తూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని తెలియజేస్తూ వినతి పత్రంలో పేర్కొన్నారు.వినతి పత్రాల ద్వారా ఇలాంటి వినతులు సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలలో అనేకసార్లు విన్నవించుకున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని. ఇకనైనా కనీస మౌలిక వసతులను కల్పించాలని కోరడం జరిగింది. ఇటీవల కాలంలో ఉప్పల్ లో లక్ష్మారెడ్డికాలనీ, సూర్యనగర్ కాలనీ,రాజ్ నగర్ కాలనీ,పలు కాలనీలలో కొత్తగా సీసీ రోడ్లు




నిర్మించిన సమయంలో రోడ్లపై పెద్ద పెద్ద మట్టి కుప్పలు జమ చేసి వాటిని పట్టించుకోకుండా వదిలేయటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి, గరికపాటి శివప్రసాద్,ముజకరి పవన్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో రమజాన్ సందర్భంగా తారావీహ్ నమాజ్ ముగింపు వేడుకలు..

ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) సేవలు

**ఉప్పల్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** పవిత్రమైన రంజాన్ మాసంలో ప్రతి రోజు రాత్రి ముస్లింలు ప్రత్యేకంగా తారావీహ్ నమాజ్ ఆచరిస్తారు.ఈ తారావీహ్ నమాజ్ రమజాన్ నెలలో ఆధ్యాత్మికతను,భక్తిని మరింత పెంపొందించే ప్రత్యేక ప్రార్థనగా భావించబడుతుంది.చివరి రోజు ఆదివారం రాత్రి తారావీహ్ నమాజ్ సందర్భంగా బీరప్పగడ్డ ప్రాంతంలోని మిలాద్ ఇమామ్ ఆజమ్ అబూ హనీఫా మదర్సాలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో సుమారు 800 మంది పురుషులు,మహిళలు తారావీహ్ నమాజ్‌లో పాల్గొన్నారు.నమాజ్ అనంతరం హలీమ్, మిఠాయిలు మరియు ఇతర విందు పదార్థాలు ఏర్పాటు చేయబడినవి.ఈ కార్యక్రమాన్ని స్థానిక యువ నాయకుడు ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్) ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ...రమజాన్ మాసం అనేది కేవలం ఉపవాసం మాత్రమే కాకుండా సహనం,



క్రమశిక్షణ ,దానం,పరస్పర గౌరవం మరియు ఐక్యతకు ప్రతీక అని తెలిపారు.ముస్లిం సమాజ అభివృద్ధి,విద్యార్థుల విద్యాప్రగతి,ప్రభుత్వ పథకాల వినియోగం,మసీదులు మరియు కబ్రస్థానాల అభివృద్ధి వంటి అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు.సమాజంలోని పురుషులు,మహిళలు కలిసి ఐక్యంగా ముందుకు సాగితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రత్యేక ప్రార్థనల్లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు మండముల పరమేశ్వర్ రెడ్డి రాజకీయ ప్రగతి, వారి కుటుంబ



సభ్యుల ఆరోగ్యం, దీర్ఘాయుష్షు మరియు మరింత ప్రజాసేవ చేసే శక్తి కలగాలని ప్రార్థనలు నిర్వహించారు.అలాగే ఉప్పల్ నియోజకవర్గ ప్రజల శాంతి,సౌభ్రాతృత్వం మరియు అభివృద్ధి కోసం కూడా దువాలు చేయబడినవి. తారావీహ్ నమాజ్ ద్వారా పవిత్ర ఖురాన్ పఠనం పూర్తి చేయడం ముస్లింలకు అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది.ఈ కార్యక్రమం భక్తి,ఐక్యత మరియు సేవా భావానికి ప్రతీకగా నిలిచింది.

# కుమ్మెర ఘటనపై రాష్ట్రప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి..

పసి బిడ్డను హత్యచేసిన అగ్రకుల దురహంకారులను కఠినంగా శిక్షించాలి..
కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ డిమాండ్

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కుటుంబానికి చెందిన చిన్నారి మృతికి బాధ్యులపై హత్య కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ డిమాండ్ చేశారు.సోమవారం కాటేదాన్ డివిజన్ బాబుల్ రెడ్డినగర్ లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... అధికార అండతో అరాచకాలకు పాల్పడుతూ దైవ దర్శనానికి వచ్చిన అమాయక కుటుంబంపై దాడి చేయడంతో పాటు పాప మరణానికి కారకులైన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కుమ్మెరలో మానవత్వం మంట కలిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం రజకకులంలో పుట్టిన కారణంగానే చంద్రకళ కుటుంబాన్ని దైవదర్శనం చేయకుండా అడ్డుకోవడం అమానుషమన్నారు.గ్రామ సర్పంచి అహంకారంతో దుర్భాషలాడుతూ ఇంటిల్లిపాదిని అవమానించారని, పసిపిల్లను వదిలివేయమన్నా వినకుండా క్రూరంగా ప్రవర్తించారని ఆరోపించారు .బాధితులు ఇచ్చిన ఫిర్యాదును పట్టించుకోకుండా బాధితులపైనే కేసు నమోదు చేయడం దుర్మార్గమని అన్నారు.చిన్నారి మృతికి సంబంధించి బాధితు లను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.పోలీసులు కేసులో కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తూ,రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఆరా తీసి న్యాయం చేయాలని కోరారు. హోంశాఖ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి స్పందించాలని విజ్ఞప్తి చేశారు.ఇటీవల రాష్ట్రంలో పోలీసుల వైఖరి ఆందోళన కలిగిస్తోందని, సూర్యాపేట జిల్లా చిలుకూరులో జరిగిన దళిత యువకుడు కర్ల రాజేశ్ లాకప్ డెత్ ఘటనపై చర్యలు లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవు తున్నాయని పేర్కొన్నారు .తెలంగాణలో ఎస్సీ,బీసీ కులాలకు దైవదర్శనం నిషేధమా అంటూ ప్రశ్నించారు.ఒక సాధారణ సర్పంచికి ఇంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చిందని, అతని వెనుక ఎవరున్నారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం



నైతిక బాధ్యత వహించి బాధిత కుటుంబానికి రూ.1కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు.

## హోమియోపతి ఆసుపత్రిలో జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేసిన

బిజెపి నేత వల్లపు జగన్ యాదవ్

**ఉప్పల్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ సీనియర్ బిజెపి నాయకులు వల్లపు జగన్ యాదవ్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రామంతాపూర్ లోని హోమియోపతి మెడికల్ కళాశాల ఆసుపత్రిలో పేషంట్స్ కి పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జగన్ యాదవ్ మాట్లాడుతూ... హోమియోపతి మెడికల్ పేషెంట్లకు పండ్లు పంపిణీ చేసినందుకు సంతోషంగా ఉందన్నారు.తనకు ప్రత్యక్షంగా పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వర్,బాలకృష్ణగౌడ్,అది సతీష్ ఉపేందర్ యాదవ్,నాసు సతీష్, భారత్,



ముత్యం, ఆనంద్,సాయినాథ్,తో పాటు కళాశాల వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీనగర్,సరస్వతీనగర్ కాలనీ,ల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన వనం జయరాజు

సత్కరించిన సాయిజన్ శేఖర్



**ఉప్పల్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** బాపూజీనగర్,సరస్వతినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా రెండవసారి నియమితులైన వనం జయరాజు,ను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వనం జయరాజు మాట్లాడుతూ...పది సంవత్సరాల కాలంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సహకారంతో సరస్వతినగర్ కాలనీలో చాలా సంవత్సరాలుగా ఉన్న ముంపు సమస్యను పరిష్కరించడమే కాకుండా రోడ్లు డ్రైనేజీలు కూడా ఏర్పాటు చేయించారని,అలాగే కొత్తగా కాలనీలో ఉన్న ఖాళీ స్థలంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు,కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, రోహిత్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి సమస్యను నిష్కరించాలి..

జలమండలి జిఎంకు ప్రజావాణిలో వినతి పత్రం అందజేసిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ




**ఉప్పల్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** ఉప్పల్ సర్కిల్ లో మంచినీటి సరఫరాను మెరుగుపరచాలంటూ ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్ కి ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎండాకాలం రాకముందే ఉప్పల్ సర్కిల్ లో అనేక కాలనీలలో బస్తీలలో నీటి సరఫరాలో అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని,రిజర్వాయర్ నుండి నీటిని పూర్తిస్థాయిలో సరఫరా చేయకపోవడం వల్ల ప్రజలకు నీరు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని,ఈ పరిస్థితి చూస్తే ఎండాకాలంలో సరఫరాలో చాలా ఇబ్బందులు కలుగుతాయని జలమండలి జిఎంకు తెలిపారు.రామంతపూర్ రాజేంద్రనగర్ లో కొంత ప్రాంతంలో మంచినీటి సరఫరా బాగా లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఎండాకాలం రాకముందే అధికారులు మంచినీటి సరఫరాకు సంబంధించిన ఏమన్నా ఇబ్బందులు ఉంటే బాగు చేసుకొని మంచినీటి సరఫరాలు ఇబ్బందులు జరగకుండా చూడాలని కోరారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ...మీకు ఎలాంటి సమస్య రాకుండా చూస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్,రవీందర్రావు,సిద్ధ గొని రాజు,పెద్ద స్వామి నాయకులు పాల్గొన్నారు.

## మట్టా దయానంద్ విజయ్ కుమార్,ని సన్మానించిన

కల్లూరు మున్సిపల్ చైర్మన్





**ఖమ్మం ,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపల్ పరిధిలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్టా దయానంద్ విజయ కుమార్,ని కల్లూరు మున్సి పల్ కార్యాలయంలో నూతనంగా ఎన్నుకున్న మున్సిపాల్ చైర్మన్ ధారావ త్ మోహన్ నాయక్ సన్మానించారు. అనంతర కల్లూరులో అభివృద్ధి పనులపై చర్చించి వారితో మున్సిపల్ అభివృద్ధి,సెంట్రల్ లైటింగ్ విషయంపై మున్సిపల్ కార్మికుల జీతభత్యాలపై చర్చించడం జరిగింది. సత్తుపల్లి మున్సిపాలిటీ కార్మికులకు ఎంత వేతనం ఇస్తారో కల్లూరులో మున్సిపాలిటీ కార్మికులకు అంతే వేతనం వస్తుంది మున్సిపాలిటీ కార్మికులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కల్లూరు కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు,ఏఎంసీ చైర్మన్ బాగాశీ నీరజాచౌదరి, అప్పిరెడ్డి,ధారావత్ రవికుమార్,మేనేజర్ నందిశెట్టి నాగేశ్వ రరావు, యాస శ్రీకాంత్,కుసునూరి బాలనాగేశ్వరరావు,తోట సుబ్బారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు,తాండూ రాములు,జిల్లెల్ల కృష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆధునిక ఎలక్ట్రానిక్స్ వ్యవస్థలో కృత్రిమ మేదస్సు రంగంలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు..

ఉపాధి అవకాశాలపై ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత సెమినార్..





**మొయినాబాద్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** ఆధునిక ఎలక్ట్రానిక్స్ వ్యవస్థలో కృత్రిమ మేధస్సు రంగంలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలపై టెక్స్ అకాడమీ వారిచే మొయినాబాద్ లోని కేజీరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలో ఉచిత సెమినార్ నిర్వహించడం జరిగిందని టెక్స్ అకాడమీ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ తెలియజేశారు.ఈ ఉచిత సెమినార్లో బాగంగా కేజీరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ (ఈ.సి.ఈ) విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.టెక్స్ అకాడమీ కేజీరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ విద్యార్థులకు (ఆధునిక ఎలక్ట్రానిక్స్ వ్యవస్థలో కృత్రిమ మేధస్సు గురించి తెలియ జేసారు. ఈ సందర్భంగా లార్డ్స్ కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపాల్ సాయి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ...ఈ ఉచిత సెమినార్ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధి అవకాశాల కొరకు ఎంతో ఉపయోగ పడుతుం దన్నారు.ఉచిత సెమినార్ నిర్వహించినందుకు టెక్స్ అకాడమీకు ధన్య వాదాలు తెలియజేసారు .అనంతరం కార్పొరేట్ కమ్యూ నికేషన్ మేనేజర్ మోహన్ దాస్ మాట్లాడు తూ..ఈ ఉచిత ఎలక్ట్రా నిక్ సిస్టమ్స్ డిజైన్ లో కృత్రిమ మేధస్సుపాత్ర సామర్థ్యాన్ని పెంచుతుం ది.దానితోపాటుగా ఉపాధి అవకాశాలు భవిష్యత్తు లో చాలా రంగాల లో ఉంటాయని ఈ సందర్భం గా తెలియజేస్తూ మేనేజ్ మెంట్ కు ధన్య వాదాలు తెలియజ ేసారు.కేజీరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ డా.సైదా అంగోతు (ఈ.సి. ఈ)విభాగాధిపతి కృత్రిమ మేధస్సు రంగం లో ఉన్న ఉద్యోగాలు,అవకాశాల గురించి తెలి యజేశామన్నారు. విద్యార్థులు విద్యార్థినిలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని జీవితంలో స్థిరపడాలని కోరారు.పవన్ కుమార్ నెర్సు సాఫ్ట్ వేర్ డెవలపర్ కమ్ ట్రైనర్ మాట్లాడుతూ... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ఎలక్ట్రానిక్ పరికరాల లోపాలను గుర్తించడాన్ని మెరుగుపరు స్తుంది, కీలకమైన తనిఖీ పాయింట్లలో ఖచ్చిత త్వం, సామర్థ్యం మరియు స్కేలబిలిటీని పెంచడం లో సహాయపడుతుంది.ఎలక్ట్రానిక్ సిస్టమ్స్ డిజైన్ లో కృత్రిమ మేధస్సుపాత్ర సామర్థ్యాన్ని పెంచుతుం ది.ఈ కార్యక్రమంలో టెక్స్అకాడమీ సిబ్బంది ,కేజీరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ (ఈ.సి.ఈ)విభాగం అధ్యాపకులు ,సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ నేతల అక్రమఅరెస్టులు,పౌర సేచ్ఛ అణిచివేత చర్యలను ఖండిస్తూ మౌన ప్రదర్శన..





**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి 23(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు,ఎంపీలపై దాడులు,మరియు రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రాంచందర్ రావు అక్రమ అరెస్టులను తీవ్రంగా నిరసిస్తూ కార్వాన్ నియోజక వర్గం పరిధిలోని గోల్కొండ మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట భారతీయ జనతా పార్టీ కార్వాన్ అసెంబ్లీ ఆధ్వర్యంలో మౌన నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోల్కొండ జిల్ల ప్రదాన కార్యదర్శులు పడాల అనంత కృష్ణ పాల్గొని మాట్లాడుతూ...ప్రజాస్వామ్య హక్కులను అణగ దొక్కే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిం చడం ఆందోళనకరం అన్నారు ,రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ,కార్యకర్తలపై అక్రమ అరెస్టులు,వేధింపులు వెంటనే నిలిపివేయాలని ,లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తం గా మరింత పెద్ద స్థాయిలో ఉద్యమాలకు శ్రీకారం చుట్టి,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని పడాల అనంత కృష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, ఆంజనేయులు ,జిల్ల పదాధికారులు,పలు డివిజన్ల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పెళ్లి పేరిట జరిగే మోసాలు,బ్లాక్ మెయిల్స్ పట్ల యువతులు అప్రమత్తంగా ఉండాలి..

పరువుకు భయపడి మౌనంగా ఉండొద్ద,ధైర్యంగా షీటీమ్స్ ఫిర్యాదు చేయండి..
పోలీస్ కమిషనర్ సజ్జనర్.

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి 23(సూర్యరేఖ)** పెళ్లి ముసుగులో యువతులను మోసగిస్తూ,బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీవీసీ సజ్జనర్ హెచ్చరిం చారు .కేవలం ప్రేమ వ్యవహారాల్లోనే కాకుండా ,పెద్దలు కుదిర్చిన సంబంధాల మాటున కూడా నిశ్చితార్థం తర్వాత యువతులకు మాయ మాట లు చెప్పి లొంగదీసుకోవడ ఆపై అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్న ఘటనలపై ఇటీవల హైదరాబాద్ షీటీమ్స్ కు ఫిర్యాదులు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో యువతులు,వారి తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచిం చారు. మోసం సాగుతోందిలా ..ముందుగా పక్కా ప్రణాళికతో, సంప్రదాయబద్ధంగా పెళ్లి చూపులు, ఆపై ఘనంగా నిశ్చితార్థం చేసుకుం టున్నారు.' ఇక పెళ్లి ఖాయమైంది కదా' అనే చనువుతో యువతులకు దగ్గరవుతు న్నారు.'ఎలాగూ పెళ్ళే కదా..ఇప్పుడైతే ఏంటి?'అని మాయమాటలు చెబుతూ,ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేస్తూ ఒత్తిడితో శారీరకంగా లోబరుచుకుం టున్నారు. తీరా కోరిక తీరాక అసలు రంగు బయట పెడు తున్నారు.పెళ్లి పీటలు ఎక్కాలంటే తమకు భారీగా డబ్బు కావాలని ,అదనపు కట్నం ఇస్తేనే తాళి కడతామని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పెళ్లి రద్దు చేసుకు ంటామని బెదిరింపులకు పాల్పడు తున్నారు. నిశ్చితార్థం జరిగిపోవడం, బంధుమి త్రులందరికీ తెలిసిపోవడంత ఇప్పుడు పెళ్లి ఆగిపోతే సమాజంలో పరువు పోతుందన్న భయం తో చాలామంది యువతులు, వారి తల్లిదం డ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసేం దుకు వెనుక డుగు వేస్తున్నా రన్నారు. దీన్నే ఆసరాగా చేసుకుం టున్న నయవంచకులు మరింతగా వేధింపులకు గురిచేస్తున్నారని, 'పరువు పోతుందన్న భయంతో మౌనంగా ఉంటే జీవితాంతం నరకం అనుభవిం చాల్సి వస్తుంది.కాబట్టి ఎవరూ భయపడ కుండా ధైర్యంగా ముందుకు రావాలి'అని సీపీ స్పష్టం చేశారు.




**ఇవి గుర్తుంచుకోండి..**

పెద్దలు కుదిర్చిన సంబంధమే కదా అని గుడ్డిగా నమ్మొద్దు.అబ్బాయి ప్రవర్తన, స్నేహితులు, అలవా ట్లపై పెళ్లికి ముందే క్షుణ్ణంగా ఆరా తీయాలి. నిశ్చితార్థం జరిగినప్ప టికీ, పెళ్లి పీటలు ఎక్కేవరకు అప్రమత్తంగానే ఉండాలి.పెళ్లికి ముందే ఏకాంతంగా కలవడానికి,శారీరక సంబంధానికి ఒత్తిడి చేస్తే కచ్చితంగా అనుమానిం చాలి. వారి ప్రయత్నాలను మొహమాటం లేకుండా తిరస్కరించాలి. డబ్బు డిమాండ్ చేసినా,బ్లాక్ మెయిల్ చేసినా భయపడొద్దు .మోసగాళ్ల చేతిలో చిక్కుకుంటే సంకోచిం చకుండా పోలీసులను ఆశ్రయించండి. బాధితుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతాం .ఇలాంటి బెదిరింపులు ఎదురైతే వెంటనే హైదరా బాద్ షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 94906 16555 కు,డయల్ 100 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సీపీ స్పష్టం చేశారు.

## దేశం నుంచి అక్రమ చొరబాటుదార్లను ఏరి తరిమేధాం..

ఉత్తరపల్లి దయానంద్.



**నాంపల్లి, హైదరాబాద్, ఫిబ్రవరి23 (సూర్యరేఖ)** నక్సలిజం నుంచి దేశం విముక్తి పొందుతున్నట్లేగానే దేశంలోని వివిధ రాష్ట్రాలలో నివసిస్తున్న చొరబాటుదారులను ఏరివేయడం కూడా సాధ్యమేనని కేంద్ర మంత్రి అమిత్ షా మాట నిజాంచెదమని భారతీయ జనతా కార్వాన్ డివిజన్ యువమోర్చ నాయకులు ఉత్తరపల్లి దయానంద్ ఓ ప్రకటనలో ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తరపల్లి దయానంద్ మాట్లాడుతూ...నకిలీ దస్తావేదులను సమర్పించి ఓటర్ కార్డు,పాన్ కార్డు,ఆధార్ కార్డు తీసుకున్న చొరబాటుదార్లను ఏరివేసి తరిమేస్తాం,వారికీ సంహరించిన వారిపై దేశ ద్రోహం కేసు నమోదు చెయ్యాలని కేంద్ర హోమ్ శాఖను కోరారు.అక్రమ వలసదారులను కేవలం ఓటర్ల జాబితా నుంచే కాకుండా..దేశం నుంచే తరిమివేయాలని,రాబోయే ఐదేళ్లలో ఈ పనిని పూర్తి చేస్తామని చెప్పారన్నారు. .దేశంలో అవకాశం వాద రాజకీయ నాయకుల అండదం డలతో చొరబాటుదారులు దేశ సంపదను సబ్సిడీల రూపంలో,ఎక్కడ పండిన ఆహార ఉత్పత్తులను పందికొక్కువ వాలే దోచుకు తింటూ అనుభవిస్తున్నారని,ఈ నేపథ్యంలో వారిని మొత్తంగా దేశం నుంచే బయటకు పంపించాలన్నారు.అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని, గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారని,కాన కాంగ్రెస్ ఆపని చేయబోదని, ఎందుకంటే వారే ఆపార్టీకి ఓటు బ్యాంకు'అని అమిత్ షా ఆరోపించారని తెలిపారు.ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటే పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని ఉత్తరపల్లి దయానంద్ డిమాండ్ చేసారు.

## ఉమ్మడి జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధం కండి..

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలకు దిశా నిర్దేశం చేసిన వేం నరేందర్‌రెడ్డి



**ఉప్పల్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** ఉమ్మడి జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు .రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలలో చూపిన సత్తానే ఉమ్మడి జీహెచ్ఎంసీలోనూ చూపించాలన్నారు.ఉమ్మడి జీహెచ్ఎంసీ పరిధిలోని మూడు కార్పొరేషన్లల్లో కాంగ్రెస్ జెండాను ఎగుర వేయాలని సూచించారు .ఉప్పల్,మేడ్చల్, పటాన్‌చెరువు,నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీలు మందుముల పరమేశ్వర్‌రెడ్డి,తోటకూర వజ్రేష్ యాదవ్, కాట శ్రీనివాస్‌గౌడ్,ఆవుల రాజిరెడ్డి సోమవారం వేం నరేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలోని మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పార్టీ ఇచ్చిన బాధ్యతలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నుంచి నాయకుడి వరకు సమర్ధవంతంగా నిర్వర్తించారని ఈ సందర్భంగా వేం నరేందర్‌రెడ్డి గుర్తు చేశారు.అందరి సమిష్టి కృషి ఫలితంగానే మెజారిటీ మున్సిపల్ కార్పొరేషన్లు,మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండాను ఎగుర వేసినట్టుగా చెప్పారు.

## దొంతి గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ పనులు..



**శివంపేట,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని దొంతి గ్రామంలో చాలా రోజుల నుంచి ఉన్న మురుగు కాలువల వల్ల దోమలు దుర్వాసన వస్తుందని,తమ దృష్టికి తీసుకు వచ్చినందుకు పారిశుద్ధ పనులను వెంటనే దొంతి సర్పంచ్ నీరుడి మౌనిక మురళికృష్ణ ప్రారంభించారు. ఇందులో భాగంగా మురుగు కాలువలను లోతుగా తీసి నీరు సాఫీగా పోయేందుకు పనులను చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచాలంటే పారిశుద్ధ పనులు ముఖ్యమని అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే గ్రామాన్ని అన్ని వీధులలో పరిశుభ్రంగా ఉంచాలని, దానికోసం అన్ని విధాల కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ పరిశుద్ధ పనులకు పాలకవర్గ సభ్యులతో పాటు ప్రజలు కూడా సహకారం అందించి గ్రామాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచడానికి తమ వంతు కృషి చేయాలని సందర్భంగా ఆయన తెలియజేశారు.

## చైర్మన్‌గా ఇప్ప ఉమారాణి బాధ్యతల స్వీకరణ..



**కామారెడ్డి,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపాలిటీలో సరికొత్త అధ్యాయం మొదలైంది.పట్టణ మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇప్ప ఉమారాణి సోమవారం అత్యంత వైభవంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ ముఖ్యఅతిథులుగా హాజరై,నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. -అవినీతి రహితపాలనే లక్ష్యం.. షబ్బీర్ అలీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణం గా పనిచేస్తుందని పునరుద్ఘాటించారు.ఆదర్శ పాలన పట్టణాన్ని అవినీతికి తావులేకుండా,రాష్ట్రంలోనే ఒక మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం..గతంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని చూసే ప్రజలు నేడు ఈ పీఠాన్ని అప్పగించారు.వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధికి మారుపేరుగా నిలుపుతాం..సొంత గడ్డపై మమకారం..“కామారెడ్డి నా సొంత గడ్డ,ఇక్కడి ప్రతి గల్లీ సమస్య నాకు తెలుసు.నిధుల కొరత లేకుండా చూస్తూ, మౌలిక సదుపాయాల కల్పనలో పట్టణాన్ని అగ్రగామిగా నిలబెడతాం“అని ధీమా వ్యక్తం చేశారు.అభివృద్ధి పథంలో కామారెడ్డి.. ఎంపీ సురేష్ షట్కర్ స్థానిక సంస్థల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రజా పాలనలో భాగంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నూతన చైర్మన్‌కు సూచించారు. రోడ్లు,డ్రైనేజీ,తాగునీరు వంటి కనీస వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన పేర్కొన్నారు .కృతజ్ఞతలు తెలిపిన ఇప్ప ఉమారాణి మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఇప్ప ఉమారాణి మాట్లాడుతూ.. .తనపై నమ్మకం ఉంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## రొండా మల్లారెడ్డి దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే గణేష్





**మేడ్చల్, ఫిబ్రవరి23 (సూర్యరేఖ)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పూడూరు-కిష్టపూర్ డివిజన్ పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, హరి హర నందన అయ్యప్ప స్వామి దేవాలయ ధర్మకర్త రొండా మల్లారెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే.కాగా సోమవారం పూడూరు గ్రామంలోని వారి నివాసంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరై ఆర్.మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ లీడర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఇంచార్జిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేషంగా సేవలు అందించారని తెలిపారు.తనకు మల్లారెడ్డితో ప్రత్యేకమైన అనుబంధం ఉందని తన ఎదుగుదలకు మల్లారెడ్డి సహకారం మరిచిపోలేనిదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,దేవరయంజాల్ సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ ఎన్.నర్సింహా రెడ్డి,మాజీ వార్డు సభ్యులు శేఖర్ రెడ్డి,మల్లెల కృష్ణ,కోలా వెంకటేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలను ఎదగనిద్దాం చదవనిద్దాం..

ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి



**వెల్దుర్తి, ఫిబ్రవరి23(సూర్యరేఖ)** ప్రతి తల్లిదండ్రులు ఆడబిడ్డలను ఎదగనిచ్చి చదవనివ్వాలని ఐసిడిసి సూపర్వైజర్ మాధవి అన్నారు. సోమవారం భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి మండలంలోని కుక్కునూరు,వెల్దుర్తి గ్రామాలలోని అంగన్వాడి కేంద్రంలో బేబీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి మాట్లాడు తూ...గర్భంలోనే ఆడపిల్ల అని తెలిసిన వెంటనే భ్రూన హత్యలు చేయవద్దని అన్నారు.ప్రధానమంత్రి మోదీ సంకల్పంతో పుట్టిన ఆడపిల్లల కు ఆడంబరంగా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఆడపిల్ల పుట్టిందని తల్లిదండ్రులకు బెంగపడ కుండా అంగన్వాడి కేంద్రాల్లో ఇలాంటి సంబరాలు జరుపుతుంటే మరికొంతమంది తల్లిదండ్రులు సంతోషంతో ఆడపిల్లలకు జన్మనివ్వడానికి సంతోషిస్తారని అన్నారు.ఇకపై అన్ని అంగన్వాడి కేంద్రాలలో ప్రతి బిడ్డ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దేవలత, సావిత్రి, గౌసియా, మంగేశ్వరి, లక్ష్మీదుర్గ, నాగమణి,ప్రాథమిక పాఠశాల ఉపా ధ్యాయులు,చిన్నారులు,తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపేట చైర్ పర్సన్ గా లావుడ్య శ్రీదేవి బాధ్యతల స్వీకరణ..





**మేడ్చల్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** ఎల్లంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా లావుడ్య శ్రీదేవి సోమవారం బాధ్యతలను స్వీకరించారు.వైస్ చేర్ పర్సన్ గా మేకల రజిత బాధ్యతలను చేపట్టారు. ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ స్వామినాయక్ ఆధ్వర్యంలో చైర్ పర్సన్ లావుడ్య శ్రీదేవి,వైస్ చైర్ పర్సన్ మేకల రజిత, బిఆర్ఎస్,బిజెపి కౌన్సిలర్లు కలిసి బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా అధికారులు వారిని పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బాధ్యతలను చేపట్టిన చైర్పర్సన్ లావుడ్య శ్రీదేవి మాట్లాడుతూ... మున్సిపల్ అభివృద్ధికి పాలకవర్గంతో కలిసి కృషి చేస్తానని తెలిపారు. పార్టీలకతీతంగా కలిసికట్టుగా పని చేస్తామని,మున్సిపల్ పరిధిలో ఎలాంటి సమస్యలైనా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు .తమ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందని బిఆర్ఎస్ ,బిజెపి పార్టీ శ్రేణులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ,బిజెపి కౌన్సిలర్లు హాజరు కాగా కాంగ్రెస్ కౌన్సిలర్లు గైరాజరయ్యారు .బాధ్యతల స్వీకరణ కార్యక్రమం వద్ద ఏ ఒక్క కాంగ్రెస్ నాయకులు కనిపించలేదు.ఇక్కడ బిజెపి పొత్తుతో బిఆర్ఎస్ ఎల్లంపేట మున్సిపాలిటీ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.దీంతో కాంగ్రెస్ కౌన్సిలర్లు ఎవరు బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి హాజరు కాలేదని సమాచారం.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి,మేడ్చల్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు దయానంద్,ప్రధాన కార్యదర్శి సుదర్శన్,రాజమల్లారెడ్డి,గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి,అప్పమ్మగారి జగన్ రెడ్డి,అకిడి నవీన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## తిప్పనగుల్లలో ఉపాధి హామీ పనులు ప్రారంభం..



**నిజాంపేట,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ మంజుల రమేష్,ల ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు 100 రోజుల పనులలో భాగంగా పనులు ప్రారంభించామన్నారు.ఈ అవకాశాన్ని ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గౌరీ స్వర్ణలత,కార్యదర్శి శ్యామల,ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, యాదగిరి, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు..





**శివంపేట, ఫిబ్రవరి23(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరై గృహప్రవేశ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి మాట్లాడుతూ. ..ప్రజల సంక్షేమమే అని ముందుకు వెళుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్క పేదవాడి లక్ష్యం ఇల్లు కట్టుకోవడం అని,అది కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా నెరవేరిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శివంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి,వైస్ ఛైర్మెన్ వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీకాంతం,పులిమామిడి నవీన్ గుప్తా, పోతారం గ్రామ సర్పంచ్ పుట్ట వినోద-మహేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతలను పాటించండి ప్రమాదాలను నివారించండి..

అజాగ్రత్తగా డ్రైవింగ్ అందరికీ నష్టం..

ఎస్ఐ రాజు



**వెల్దుర్తి,ఫిబ్రవరి 23(సూర్యరేఖ)** రోడ్డు భద్రతలను ప్రతి ఒక్కరు పాటించి ప్రమాదాలను నివారించాలని వెల్దుర్తి ఎస్ఐ రాజు అన్నారు.రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో రోడ్డు భద్రత సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... వాహన దారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని,వాహనానికి సంబంధించిన పూర్తి పత్రాలు వాహనం వెంట ఉంచుకోవాలని ,ఇతరులకు తమ వాహనాలను ఇవ్వవద్దని అన్నారు.ఇతరులకు వాహనా లు ఇవ్వడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వాహన యజమాని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని,కావున వాహనాల ను ఇతరులకు ఇవ్వవద్దని ఎస్ఐ అన్నారు.అలాగే గుర్తుతెలియని వ్యక్తులు సెల్ ఫోన్ లకు మెసేజ్లు పంపి ఓటీపీలు చెప్పమని లేదా బ్యాంక్ ఆఫర్లు వచ్చాయంటూ ఫోన్ చేస్తూ ఖాతాలలో డబ్బులను డ్రాచేస్తున్నారని తెలిపారు.కావున గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసినా బ్యాంకు వివరాలు కానీ ఓటిపి కానీ చెప్పమని అడిగితే చెప్పవద్దని సూచించారు.బ్యాంకు అధికారులు కస్టమర్లకు ఫోన్ చేసి ఓటిపి అడగరని ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి చెప్పమంటే అటువంటి వారిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది.ప్రజలు పాల్గొన్నారు.

## వరి పంట సాగుపై రైతులకు మెలుకువలు..




**వెల్దుర్తి,ఫిబ్రవరి 23(సూర్యరేఖ)** ప్రకృతి వ్యవసాయం వరి పంట సాగుపై సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మవ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సౌజన్యంతో రైతులకు ప్రకృతి వ్యవసాయం మరియు వరి పంట సాగులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మండల వ్యవసాయ అధికారిని ఝాన్సీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు జీవన ఎరువుల వాడకాన్ని సంబంధించిన సలహాలు సూచనలు అందించారు. అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడటం వలన కలిగి నష్టాలను రైతులకు కళ్ళకు కట్టినట్టు వివరించారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ అధికారులు.రైతులు పాల్గొన్నారు

## చిన్న ఆలోచన..పెద్ద మార్పులకు దారితీస్తుంది

ఘనంగా ప్రపంచ ఆలోచనా దినోత్సవం




**మందమర్రి,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** ఆలోచనతోనే అభివృద్ధికి మార్గాలు సుగమం అవుతాయని,చిన్న ఆలోచన ఒక్కటే పెద్ద మార్పులకు దారితీస్తుందని సింగరేణి మందమర్రి ఏరియా ఎస్ఓటు జీఎం జీఎల్ ప్రసాద్,డీవైపీఎం మహమ్మద్ అసీఫ్,లు పేర్కొన్నారు.45స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు బెడెన్ పవెల్ జయంతిని పురష్కరించుకుని సింగరేణి పాఠశాల ఆవరణలో సోమవారం స్కౌట్ అండ్ గైడ్స్ ఆద్వర్యంలో ప్రపంచ ఆలోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఓటు జీఎం,డీవైపీఎం బిడెన్ పవేల్ చిత్ర పటాలకు పూలమాల వేసి సర్వమత సమ్మేళన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో మంచి క్రమశిక్షణతో పాటు దేశభక్తి పెంపొందుతుందని అన్నారు.సాహసమే ఊపిరిగా సేవే పరమావధిగా అందరం కలసి ప్రపంచాన్ని మారుద్దామనే సందేశాన్ని బిడెన్ పవేల్ ఇచ్చారని అన్నారు.స్కౌట్ అండ్ గైడ్స్తో మంచి క్రమశిక్షణ గల సమాజ నిర్మాణానికి విద్యార్థులు దోహద పడతారన్నారు.అంతేకాకుండా విద్యార్థుల్లో సమయ పాలన,సేవాతత్పరత వంటి లక్షణాలను అలవర్చుకోవడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ పొందాలని సూచించారు.స్కౌట్లో శిక్షణ పొందడం వలన ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్ లభిస్తుందని వారు తెలిపారు.స్కౌట్లో చేరిన విద్యార్థులు గవర్నర్,రాష్ట్రపతి అవార్డులను సాధించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే.పురుషోత్తం, స్కౌట్ మాస్టర్ శక్తికుమార్,గైడ్ మాస్టర్ కల్పలత, పాఠశాల ఉపాధ్యాయులు,స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు సౌలభ్యంగా మండలంలోనే ప్రజావాణి కార్యక్రమం..





జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
నిజాంపేట మండల కేంద్రంలోదరఖాస్తుల స్వీకరణ

**నిజాంపేట,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** ప్రజల దూర భారాన్ని,ప్రజల సమయాన్ని తగ్గించడం కోసమే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం నిజాంపేట మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...మండల కేంద్రాల్లో ప్రజావాణిని మరింత బలోపేతం చేస్తామని, ప్రజలదూర భారాన్ని,ప్రయాణ బత్యాల్ని, సమయాభావాన్ని తగ్గించడం కోసమే ఈ ప్రజావా ణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజావాణిలో ప్రజల నుండి వివిధ సమస్యలపై దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని సమస్యలు పరిష్కరించి,పరిష్కారం కాని వాటిని రాతపూర్వకంగా ఫిర్యాదుదారులకు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.భూ సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కోర్టు పరిధిలో పోలీసు పరిధిలో ఉన్న వాటిని సంబంధిత శాఖలకు పంపించాలన్నారు.వచ్చిన ప్రతి దరఖా స్తును ఆన్లైన్ చేసి వారం రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలు జిల్లా కార్యాలయాల చుట్టూ తీరవలసిన అవసరం లేకుండా మండల స్థాయి లోనే వారి సమస్యలకు పరిష్కారం దొరికేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.నేటి నిజాంపేట ప్రజావాణి కార్యక్రమంలో భూసమస్య అధికంగా ఉన్నందువల్ల వాటిని పరిష్కరిస్తామని పరిష్కరించని వాటిని రాతపూర్వక సమాధానం అందిస్తారని పేర్కొన్నారు.ప్రతి సోమవారం మండల స్థాయిలో ఉన్న అధికారులందరూ అది తూచా తప్పకుండా ప్రజావాణి కార్యక్రమంలో హాజర అవ్వాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తాహాసి ల్దార్ శ్రీనివాస్ ఎంపీడీ వోరాజిరెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ, ఆర్ ఐ ప్రీతి,మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి,విద్యుత్ ఏఈ గణేష్, వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఐసిడిసి లక్ష్మి, వెటర్నరీ మౌనిక,పంచాయతీరాజ్ ఏఈశంత్, డాక్టర్ సాయి కృష్ణ, ఏపీఎం అశోక్,మండల స్థాయి అధికారులు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వెంటనే బిసి రక్షణ చట్టం తేవాలి..





రిటైర్డ్ డిజిపి పూర్ణ చంద్రరావు
కుమ్మెర ఘటనలో అబం శుభం తెలియని చిన్నారి చనిపోవడం బాధాకరం..
జాతీయ మానవ హక్కుల కమీషన్ సుమోటో గా కేసు నమోదు చేసి నిందితులను కఠినంగా శిక్షంచాలి..
పూర్ణ చంద్రరావు
ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి..
నివాళ్లు అర్పించిన పలువురు ప్రముఖులు.

**హైదరాబాద్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** అగ్రవర్ణాల ఆధిపత్యంలో అభం శుభం తెలియని చిన్నారి మృతి చెందడం బాధాకరమని,కుమ్మెర లాంటి ఘటనలు పునరావృతం కాకుండా, కులపరమైన దాడులను నివారించేందుకు బిసి రక్షణ చట్టం తేవాలని అల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ నేషనల్ కో-ఆర్డినేటర్,రిటైర్డ్ డిజిపి డా.పూర్ణ చంద్రరావు డిమాండ్ చేశారు. కుమ్మెర ఘటనలో భాదితులకు న్యాయం చేసి నిందితులను కఠినంగా శిక్షంచాలని కోరారు. సోమవారం నగరంలోని డౌన్ టౌన్ మాల్ మీడియా సెంటర్ హాల్ లో బీసీ సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యరావు ఆధ్వర్యంలో జరిగిన సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలో రిటైర్డ్ డీజీపీ పూర్ణచంద్రరావు ముఖ్యఅతిథి గా పాల్గొని సంత్ గాడ్గే బాబా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జాతీయ నాయకులు అంటే గాంధీ,నెహ్రూ,పటేల్ అనే ధోరణిలో మన చరిత్ర రాయబడిందని,బీసీ ఎస్సి,ఎష్టి, ముస్లింల కు ఆరాధ్య దైవం అయినటువంటి బాబా సాహెబ్ అంబేద్కర్,సంత్ గాడ్గే బాబా, బాపు జ్యోతి రావుపూలె,సావిత్రి బాయి,సాహు మహారాజ్ లాంటి వాళ్ళు నిజమైన జాతీయ నాయకులు అని తెలిపారు.నిమ్న కులం అయినా చాకలి కులంలో పుట్టిన సంత్ గాడ్గే బాబా బీసీ, ఎస్సి, ఏష్టి, ముస్లిం లకు మార్గదర్శకం అని అన్నారు .భారత రత్న బిరుదులకు గాడ్గే బాబాను మించిన సంఘ సమస్కార్త మరొకరు లేరని తెలిపారు.నేడు మహా నీయులను మర్చిపోయే విధంగా వయోజన విద్య పేరుతొ నేటి తరానికి అక్షరాలు నేర్పిస్తున్నారు.తప్ప చరిత్రను మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బహుజనుల కోసం ఆహర్నిశలు కృషి చేసిన గాడ్గే బాబా లాంటి మహనీయుల చరిత్ర మన భావి తరాలకు అందించాలని సూచించారు .బాధాకరం ఏమిటంటే నేటి యువత పూటకో వేషం వేసే చిరంజీవి ,బాలకృష్ణలను తమ తమ స్టార్స్ గా అంటున్నారని ఇంతకన్నా దుర్మార్గం ఏమైనా వుందా అని ప్రశ్నించారు.మనకు మన భావితరాలకు నిజమైన స్టార్స్ సంత్ గాడ్గే బాబా,బాబా సాహెబ్ అంబేద్కర్, భాపు జ్యోతి రావు పూలె,సావిత్రి భాయ్, సాహు మహారాజ్, లని ఈ విషయాన్నీ బహుజన మేధావులు విరివిగా ప్రచారం చేయాలనీ కోరారు.ఆ మహనీ యుల వలన నేడు రిజర్వేషన్లు దక్కించుకొని, సమాజంలో మనకు రావాల్సిన హక్కులను పొందు తున్నామని అన్నారు.బీసీ,ఎస్సి, ఎస్టి, ముస్లింలలో చులకన భావన ఉండకూడదని, ఎవరో ఒకరు ముందడుగు వేసినప్పుడే బహు జనులకు న్యాయం జరుగుతుందని,కులమే మూలమని అన్నారు .సమాజంలో అన్ని కులాలు సమానమ ని, కులాన్ని దాచుకోవడం మనల్ని మనమే మోసం చేసుకువాడమే అని అన్నారు. నేటికీ చాలా మండి బహుజనులు తమ తమ కులాలను బహటంగా చెప్పుకోవడానికి కూడా ఇష్ట పడకపోవడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.

**జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటో గా కేసు నమోదు చేయాలి..**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా కుమ్మెరా గ్రామంలో చాకలి కుటుంబంపై రెడ్డి సర్పంచ్ తన అనుచరులు చేసిన పాశవిక దాడిలో రెండు నెలలు పసిపాప చనిపోయిన ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ తో పాటు జాతీయ మానవ హక్కుల కమిషన్ జోక్యం చేసుకొని సుమోటో గా కేసు నమోదు చేయాలనీ రిటైర్డ్ డీజీపీ పూర్ణచంద్రరావు కోరారు.భాధిత కుటుంబానికి న్యాయం చేసి,నిందితులను కఠినంగా శిక్సించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని,పోలీస్ శాఖను ఆదేశించాలని కోరారు.అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం భాధిత కుటుంబానికి తగిన నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ జర్నలిస్ట్ పోరం రాష్ట్ర నాయకులు సీనియర్ జర్నలిస్ట్ కోట్ల చంద్రకాంత్,బీసీ సమాజ్ నాయకులు విజయ్ కుమార్,బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు సతీష్ కుమార్,మట్టి మనుషులు సంపాదకులు నర్సింహా రావు,చంద్రశేఖర్,రమేష్ తదితరులు పాల్గొని సంత్ గాడ్గే బాబాకు నివాళ్ళులు అర్పించారు.

# హద్నూర్ ఇష్టర్ గుట్టలో జరిగే జాతరకు భారీ సంఖ్యలో భక్తులు హాజరు






**అందోల్, ఫిబ్రవరి 23( సూర్యరేఖ) :** సంగారెడ్డి జిల్లా హద్నూర్ ఇష్టర్ గుట్ట న్యాల్కల్ క్రైస్తవ హద్నూర్ గ్రామంలోని ఈస్టర్ గుట్ట వద్ద మార్చి 6,7,8 వ తేదీలలో నిర్వహిం చనున్న క్రైస్తవ ఉజ్జీవ కూట ముల జాతరకు సంబంధించిన గోడ పత్రికను హాద్నూర్ క్రైస్తవ సంఘ పెద్దలు, యువకులు ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ..వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఈ ఉజ్జీవ కూటముల్లో పాల్గొని ఆత్మీయంగా బలం ొడాలని కోరారు.ఈ కార్యక్రమం ద్వారా విశ్వాసం, ఐక్యత ,ప్రేమ మరింత ఆప్యాయత అనురాగాలు, మానవ విలువలు, బలపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో హాద్నూర్ మెథడిస్ట్ సంఘ కాపరి (సర్కిల్ ఇంచార్జ్) రేవ్ బి,జార్జ్ అబ్రహంతో పాటు సంఘ పెద్దలు,యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతరలో ప్రతి ఒక్కరూ పాల్గొని దేవుని ఆశీర్వాదాలు పొందాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు.

## రోడ్డు పనులు ప్రారంభించేలా చర్య తీసుకోవాలని కలెక్టర్ కు వినతి..



**నిజాంపేట,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** గత రెండున్నర సంవత్సరాలుగా రోడ్డుపై కంకర పోసి వదిలేసారని రోడ్డు పనులు చేపట్టి రోడ్డుకు మోక్షాన్ని కల్పించాలని చల్మెడ, నందగోకుల్, గ్రామస్తులు ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చల్మెడ కమాన్ నుండి నందగోకుల్ గ్రామం వరకు సుమారు 7 కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా కంకర పోసి వదిలేయడంతో ఇరు గ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని,త్వరత గతిన రోడ్డు పనులు ప్రారంభించాలని కలెక్టర్ కు కోరారు.ఈ కార్యక్రమంలో మ్యాదరి కుమార్,అందే స్వామి,పిట్ల రమేష్,అందే మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ నెట్‌బాల్ పోటీలలో నారాయణపేట బాలుర జట్టు సిల్వర్ మెడల్ విజయం..



**ధన్వాడ,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** మహబూబ్‌నగర్ స్టేడియం గ్రౌండ్‌లో ఈనెల20 నుండి 23 వరకు నిర్వహించిన రెండవ రాష్ట్రస్థాయి చీఫ్ మినిస్టర్ కప్2026 నెట్‌బాల్ పోటీలలో నారాయణపేట జిల్లా బాలుర జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది.ఫైనల్‌లో పోటీ చేసి ప్రథమ రన్నరప్‌గా నిలిచి సిల్వర్ మెడల్ సాధించింది అని డీవైఎస్‌వో వెంకటేష్ తెలిపారు.ఈ సందర్భంగా అమేచూర్ నారాయణపేట నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు డా.శెట్టి రమేష్,కార్యదర్శి డా. రామ్మోహన్ గౌడ్, సీనియర్ ఉపాధ్యక్షుడు రాజారామ్,ఉపాధ్యక్షులు వెంకటేష్,కనకప్ప స్వప్న మరియు ఇతర సభ్యులు జట్టు క్రీడాకారులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## ఐమాక్స్ లైట్స్ వెలగడం లేదు



**మేడ్చల్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పూడూర్- కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని కిష్టాపూర్ ఇంద్రానగర్ కాలనీలో గత నెల రోజుల నుండి ఐమాక్స్ లైట్లు రావడం లేదు అని స్థానిక కాలనీ ప్రజలు తెలియజేశారు.రాత్రి సమయంలో చీకట్లో బయటికి వెళ్లాలంటే భయంగా ఉందని ,సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసిన ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై కమిషనర్ చొరవ తీసుకొని సమస్యను తీర్చాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ పోటీలలో మందమర్రి విద్యార్థుల ప్రతిభ

మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం



**మందమర్రి, ఫిబ్రవరి23 (సూర్యరేఖ)** పట్టణంలోని శ్రీకృష్ణఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన 9వ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ కరాటే పోటీలలో మందమర్రి పట్టణానికి చెందిన విద్యార్థు లు పలు విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి పలు అవార్డులు సాధించారని మాస్టర్ జెట్టి కృష్ణ తెలిపారు.సోమవారం స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ రాయలింగు చేతుల మీదగా బహుమతులను అందజేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ... విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని,చిన్న వయసు నుండే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దిన మాస్టర్ జెట్టి కృష్ణ మాట్లాడుతూ...కుంఫు కరాటే విద్య నేర్చుకోవడం వల్ల విద్యార్థులు, మానసికంగా,శారీరకంగా,ఆత్మస్థైర్యం కోల్పోకుండా మనోధైర్యంగా ఉంటారని తెలిపారు.రాష్ట్రస్థాయి కుంఫు పోటీలలో తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతి గెలుచుకున్నారని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన జెట్టి కృష్ణను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# ప్రజాతీర్పును కాలరాస్తున్న కాంగ్రెస్ నాయకులు..

అక్రమ మార్గంలో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్ కుట్రలు..

బీఆర్ఎస్,సీపీఐ కౌన్సిలర్ల కుటుంబాలకు వేధింపులు

వెంటనే క్యాతనపల్లి చైర్ పర్సన్,వైస్ చైర్మన్ ల ఎన్నిక నిర్వహించాలి..

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్ అప్రజాసౌమ్యం

బారాస నాయకులు

**మందమర్రి,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో అక్రమ మార్గంలో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్ నాయకులు కుట్రలు పన్నుతూ ప్రజాతీర్పును కాలరాస్తున్నారని, వెంటనే క్యాతనపల్లి చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక నిర్వహించాలని భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)నాయకులు డిమాండ్ చేశారు. మందమర్రి పట్టణంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బీఆర్ఎస్,టీబీజీకేఎస్ సీనియర్ నాయకులు ఓ.రాజశేఖర్,బడికెల సంపత్, మద్ది శంకర్,లు మాట్లాడుతూ...మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్ అప్రజాసౌమ్యమని,అక్రమ అరెస్ట్,లతో విపక్షాల గొంతు నొక్కలేరని వ్యాఖ్యానించారు. క్యాతన్ పల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవి దక్కించుకునేందుకు బిఆర్ఎస్, సీపీఐ పార్టీలకు సంపూర్ణ కౌన్సిలర్ సభ్యులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రజా తీర్పును కాలరాస్తున్నారని,అక్రమ అరెస్టులతో విపక్షాల గొంతు నొక్కాలని చూడటం మీ అసమర్థతకు నిదర్శనమని మండిపడ్డారు .మున్సిపాలిటీలో 22వార్డులుండగా బీఆర్ఎస,సీపీఐ పొత్తుతో 14సీట్లు గెలుచుకోగా కాంగ్రెస్ కేవలం ఏడు స్థానాలను సాధించిందన్నారు.



స్వతంత్ర అభ్యర్థి మద్దుతో కాంగ్రెస్ కు ఉన్న సభ్యులు కేవలం 8మంది కౌన్సిలర్లుండగా బీఆర్ఎస్, సీపీఐకి స్పష్టమైన మెజారిటీ ఉందని వారు స్పష్టం చేశారు. కనీస రాజకీయ అర్హత లేని వారు సైతం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను నియోజకవర్గం వదిలలి వెళ్ళిపోవలంటూ అవాకులు చెవాకులు పేలుతున్నారని వారన్నారు.బాల్క సుమన్ హయాంలో కరోనా కష్టకాలంలో ఎంతో మందికి సహాయ సహకారాలు అందజేశారని, క్యాతనపల్లిలో తమ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉండగా ఓటమి పాలైన కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కార్యాలయానికి ఎందుకు వచ్చారని, ఇతర ప్రాంతాల నుండి వందలాది సంఖ్యలో చేరుకుని రోడ్ల వెంట ఎందుకు అలజడులు సృష్టించారని వారు ప్రశ్నించారు.మున్సిపాలిటీలో 163(144) సెక్షన్లు విధించిన పోలీసులు అధికారులు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారిని నిలువరింపకపోవడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు.చెన్నూర్ ఎమ్మెల్యే, మంత్రి వివేక్ ఆయన తనయుడు పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణకు అన్ని తెలిసి కేవలం అక్రమ మార్గంలో అధికారాన్ని చేపట్టేందుకు కుట్రలు పన్నారని వారు ఆరోపించారు.మంత్రి వివేక్ కనుసన్నల్లోనే క్యాతనపల్లి మున్సిపాలిటీలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయన్నారు.ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన బీఆర్ఎస్,సీపీఐ కౌన్సిలర్ల కుటుంబాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ బెదిస్తున్నారని వారు ఆరోపించారు. మున్సిపాలిటీలో పాలక మండలి ఏర్పాటు సందర్భంగా కాంగ్రెస్ నాయకులే అలజడి సృష్టించి దాడులకు దిగారని వారు ఆరోపించారు. నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయని మంత్రి వివేక్ అభివృద్ధిని గాలికి వదిలి కుట్ర రాజకీయాలకు తెరలేపారని వారు అన్నారు. మందమర్రి పట్టణంలో అనేక కాలనీలకు గత వారం రోజులుగా తాగునీరు సరఫరా జరుగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,కేకే3 సమీపంలో స్మశాన వాటిక దాదాపు పూర్తి దశలో ఉందని అది వినియోగంలో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రజల మన్ననలను పొందాలని వారు సూచించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని క్యాతనపల్లి మున్సిపాలిటీలో రాజ్యాంగబద్ధంగా,న్యాయబద్ధంగా పాలక మండలి ఎన్నికలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ సమావేశంలో మహిళా నాయకురాలు రమాదేవి,బర్ల సదానందం,మేడిపల్లి మల్లేశ్,తోగరి వెంకన్న,కనకం రవీందర్,మొగురం శ్రీనివాస్, ముత్తునేని రాములు,మంతెన సుమన్,ముల్కల రమేష్, అఖిలేశ్ పాండే,చిలుముల రమేశ్, రామసాని శేఖర్,జూల శ్రీనివాస్, సాగర్, బీఆర్ఎస్, టీబీజీకేఎస్, యువజన,విద్యార్థి, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఫిబ్రవరి23(సూర్యరేఖ)**నిరుపేద లబ్ధిదారులకు,సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం క్రమ మార్గంలో పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి.చంద్రయ్యతో కలిసి విజిలెన్స్ కమిటీ సభ్యులు,జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు,జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య,జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యంను అర్హులైన లబ్ధిదారులకు చేరేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.2026 జనవరి నెలలో 2లక్షల 54వేల 21రేషన్ కార్డులలో 7లక్షల52,492 యూనిట్లకు గాను 96.30 శాతంతో 4వేల 313 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.100 శాతం రాయితీతో రేషన్ బియ్యం అందించడం జరుగుతుందని,రేషన్ డీలర్లు అర్హత గల రేషన్ కార్డుదారులకు పంపిణీ చేయాలని, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తమ పరిధిలోని రేషన్ షాపులను ఆకస్మిక తనిఖీలు చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తారని, రేషన్ డీలర్లు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్ 1955, 6 ఎ సెక్షన్ క్రింద 13 కేసులు నమోదు చేయడం జరిగిందని,జిల్లాలో వివిధ కేటగిరీల క్రింద మొత్తం 423 చౌకధరల దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 969 అంగన్వాడీ కేంద్రాలకు 40 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ,మధ్యాహ్న భోజన పథకం కింద జిల్లాలోని 988 పాఠశాలలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్య అభ్యసిస్తున్న 40 వేల759 మంది



విద్యార్థుల కొరకు 80 మెట్లు ధాన్యం పంపిణీ చేయడం జరుగుతుందని, 112 సంక్షేమ సంస్థలు, వసతి గృహాలకు320 మెట్రిక్ టన్నుల ధాన్యం సరఫరా చేయడం జరుగు తుందని తెలిపారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని ,రేషన్ బియ్యం తప్పుదారి పట్టకుండా పర్యవేక్షించాలని,రేషన్ బియ్యం దుర్వినియోగపరచిన లబ్ధిదారుల రేషన్ కార్డులు రద్దు చేయబడతాయని తెలిపారు .రేషన్ కార్డులలో చనిపోయిన వారి వివరాలు తొలగించాలని, పాఠశాలలు,వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్ల ప్రతిపాదనలు సమర్పించాలి..

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ, దేవాదాయ) శైలజ రామయ్యర్

**మంచిర్యాల,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** రాష్ట్రంలో గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్లకు సంబంధించిన ప్రతిపాదనలను సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ, దేవాదాయ) శైలజ రామయ్యర్ అన్నారు. సోమ వారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గోదావరి నది తీరం గల జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో గోదావరి పుష్కర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ...రాష్ట్రంలో గోదావరి నది తీరంలో జరగనున్న పుష్కరాల సంబంధిత ఏర్పాట్లపై పూర్తి స్థాయిలో నివేదికలు తయారు చేసి సమర్పించాలని తెలిపారు.పుష్కర స్నానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.పారిశుద్ధ్యం ,త్రాగు



నీరు, వైద్య శిబిరాల ఏర్పాటు,గజ ఈత గాళ్ల ఏర్పాటు, బందోబస్తు ఇతర పూర్తి స్థాయి సదుపాయాలు కల్పించే దిశగా ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో గోదావరి పుష్కరాలు నిర్వహించడానికి చేయవలసిన ఏర్పాట్లను, సంబంధించిన అంశాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ. ..జిల్లాలో గోదావరి పుష్కరాలు ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా జరిపేందుకు



చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మంచిర్యాల గోదావరి తీరంలో పుష్కర స్నానం కోసం సమీప జిల్లాల నుండి కాకుండా అనేక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావడం జరుగుతుందని తెలిపారు.ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల,జైపూర్ ఎసిపిలు ప్రకాష్, వెంకటేశ్వర్లు,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,నీటిపారుదలశాఖ డిఈఈ వేణు గోపాల్ రావు, ఈఈ వెంకటేష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఊటుపల్లి తండాలో సీసీ రోడ్డు నిర్మాణం..



**నాగల్ గిద్ద,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** నాగల్ గిద్ద పరిధిలోని ఊటుపల్లి తండాల్లో ఎమ్మెల్యే నిధులతో సుమారు రూ.5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు సోమవారం పూర్తయ్యాయి.ఈ సందర్భంగా యువ నాయకుడు రమేష్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు చేపట్టారు.తాండవాసులు మాట్లాడుతూ...తమకు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ,ఇప్పుడు సమస్య పరిష్కారం అయిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమ్మ పండరి,డాక్టర్ ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలా సభ్యత్వ నమోదు..

**కామారెడ్డి,ఫిబ్రవరి23(సూర్యరేఖ)**




పండగ వాతావరణంలా ఈనెల 26నుండి జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ తెలిపారు.ప్రతి జనసైనికులు వీర మహిళలు పవన్ కళ్యాణ్ అభిమానులు పార్టీ సభ్యత కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఆయన జనసేన పార్టీ కార్యకర్తలకు వీర మహిళలకు పవన్ కళ్యాణ్ అభిమానులకు పిలుపునిచ్చారు.అందరూ సమిష్టి కృషితో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన అన్నారు.జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు

## జనం మధ్యకు మనాలి ఠాకూర్..

## కుక్కలగూడూరులో 'పల్లెబాట'

గడప గడపకూ వెళ్లి సమస్యల ఆరా..

సాధారణ మహిళలా గ్రామస్తులతో కలిసి అల్పాహారం..

ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాలతో పర్యటన..





**రామగుండం,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు పాలకుర్తి మండలంలోని కుక్కలగూడూరు గ్రామంలో సోమవారం పల్లెబాట' కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ పర్యటించి,గ్రామస్తులతో మమేకమయ్యారు. గ్రామానికి చేరుకున్న ఆమెకు మహిళలు,యువకులు మరియు ప్రజలు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించడమే కాకుండా, ఎటువంటి ఆడంబరాలు లేకుండా ఒక సాధారణ మహిళలా గ్రామస్తులతో కలిసి కూర్చుని అల్పాహారం (బ్రేక్ ఫాస్ట్) తీసుకున్నారు.అనంతరం గ్రామంలో నెలకొన్న తాగునీరు,రోడ్లు,డ్రైనేజీ,విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలతో పాటు పింఛన్లు,రేషన్ కార్డులు మరియు గృహ పథకాల గురించి ప్రజల నుండి నేరుగా వివరాలు సేకరించారు.ప్రజల సమస్యలను విన్న ఆమె మాట్లాడుతూ...ఎవరూ అధైర్యపడకూడదు,ప్రతి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి,సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం"అని హామీ ఇచ్చారు.రామగుండం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే లక్ష్యమని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తామని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ పర్యటనలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.లక్షెట్టిపేట మండలం గోదావరి రోడ్డు ప్రాంతానికి చెందిన మామిడి రాజశేఖర్ నిరుపేద దివ్యాంగుడిని అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం తీగల్ పహాడ్ గ్రామానికి చెందిన సంకు విజయపద్మ, విష్ణు స్వరూప్,లు తమ గోదాములో ధాన్యం నిల్వ చేసినందుకు గాను కిరాయి సొమ్ము



ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు .నెన్నెల మండల కేంద్రానికి చెందిన రైతులు తమకు 2007 సంవత్సరంలో ఇచ్చిన భూమిలో తాము సాగు చేసుకుంటున్నామని,డిజిటల్ పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.భీమారం మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన ఎన్.రెడ్డి చిన్న రాజయ్య తనకు గల భూమిని కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని ,ఇట్టి పట్టాను రద్దుచేసి తిరిగి తనకు భూమిని అప్పగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి మండలం గంగారం నగర్ బస్తికి చెందిన చిప్ప హరీష్,బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని వ్యాపారం కొనసాగిస్తున్న విషయంపై వెంటనే స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ అర్జీ సమర్పించారు.బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామ ప్రజలు తమ గ్రామంలోని బిసి కాలనీలో జిల్లా కలెక్టర్ ఆదేశాలను ఉల్లంఘిస్తూ చట్టవిరుద్ధం గా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ అక్రమం గా చేపట్టిన పనులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. .ప్రజావాణి కార్యక్రమం లో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జుననగర్ ప్రజల కల సాకారం..

'బస్తీ కమాన్' ప్రారంభం

ముఖ్యఅతిథులుగా విచ్చేసిన మనాలి ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి

అవినీతి రహిత కార్పొరేషనే మా లక్ష్యం..

మేయర్

సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్‌ను సంప్రదించాలి..

మనాలి ఠాకూర్

**రామగుండం,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** మగుండం నగరపాలక సంస్థ 38వ డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్ ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష అయిన 'బస్తీ కమాన్'ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి,మక్కాన్ సింగ్ సేవాసమితి చైర్మన్ మనాలి ఠాకూర్,నగర మేయర్ మహంకాళి స్వామి విచ్చేసి కమాన్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ.. .బస్తీలో ఉన్న ప్రతి సమస్యను స్థానిక కార్పొరేటర్



నెలకుంటి రాము దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కార దిశగా తక్షణమే చర్యలు చేపడతామని ఆమె హామీ ఇచ్చారు .మేయర్ మహంకాళి స్వామి మాట్లాడు తూ. ..రామగుండం కార్పొరేషన్‌ను అవినీతి రహిత సంస్థగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు.ప్రజలు తమ సమస్యల కోసం నేరుగా కార్పొరేటర్‌ను గానీ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులను గానీ సంప్రదించాలని,మధ్యవర్తులను లేదా ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. ఈ



కార్యక్రమంలో అతిథులుగా బొంతల రాజేష్, కార్పొరేటర్లు దాసరి విజయ్,కన్నూరి శంకర్ ,దాసరి సాంబమూర్తి,దూళికట్ట సతీష్,రాజిరెడ్డి యుగేందర్ పాల్గొన్నారు.అలాగే బస్తీ సభ్యులు పంజాల ఆంజనేయులు, కోటరాజు,శనగరపు మల్లేష్, సి.హెచ్. నారాయణ,పెట్టం రాములు, అల్లం కిరణ్ కుమార్, అల్లం అన్వేష్,చీకురు మల్లి, రాజు కుమార్,నేరెళ్ల రాజ్ కుమార్, మొం డయ్య, సింహాచలం, కవ్వంపల్లి కనకలక్ష్మి,బుర్ర కనక లక్ష్మి,వాణి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామచంద్రరావు అరెస్ట్..కాంగ్రెస్ అరాచక పాలనకు నిదర్శనం

రామచంద్రరావును అరెస్ట్ చేయడం బాధకరం..

రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావును అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం బాధకరమని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.అదేవిధంగా కామారెడ్డిలో కాంగ్రెస్ గుండాలు బిజెపి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడి చేయడం ప్రజాస్వామ్యంగా,ప్రజాస్వామ్య విరుద్ధ చర్య ఈ సందర్భంగా స్పందిస్తూ తమ పార్టీ నాయకులను అరెస్టు చేయడం దారుణమన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్ దేవ్ డివిజన్ పరిధిలోని అరంఘర్ చౌరస్తా దగ్గర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.లా అండ్ ఆర్డర్ మెయింటైన్ చెయ్యలేని ప్రభుత్వం తమ వాళ్ళను అరెస్టులు చేస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాక పార్టీ నాయకులను అక్రమంగా అరెస్ట్ లు చేయడం దారుణమన్నారు.ఈ కాంగ్రెస్



ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలకు,కుట్రలకు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఏదైతే కామారెడ్డిలో స్థానిక శాసన సభ్యులు వెంకటరమణ రెడ్డిపై జరుగుతున్న దాడులు కావచ్చు,బాన్సువాడలో హిందూ మహిళపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ అదే విధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ప్రశ్నిస్తున్నా క్రమంలో బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావును అక్రమ అరెస్టు కావొచ్చు, యువ మోర్చా నాయకులను ప్రతి కోణంలో ప్రతి బస్తీలో స్థానికంగా బీజేపీ పార్టీ నాయకులను ఆవిధంగా అయితే అరెస్ట్ చేస్తున్నారో దానిని బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏవిధంగా హిందూ దేవాలయాలపై,హిందువులపై దాడులు జరుగుతున్నాయని అన్నారు.కాంగ్రెస్ వైఖరిని తీవ్రంగా వ్యతిరేక్రీస్తు ఖండిస్తున్నామని,రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని,కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్, వై.శ్రీధర్, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, కొమురయ్య, జోగి రవి,సంతూ గౌడ్,పాండు యాదవ్,రావుల భాస్కర్,బబ్లు నవారు మురళి, విజయ్, అమర్ ,వెంకటేష్, హరికృష్ణ, స్వామి, పవన్, సాయి ,మధుసూదన్, చిన్న ఉదయ్ ,వెంకటరెడ్డి, వాసు, రామారావు,సత్యనారాయణ,శ్రీనివాస్,వినయ్,ఏ.రాజు,బాబు,సందీప్,డివిజన్ అధ్యక్షులు,అన్ని మోర్చాల అధ్యక్షులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# -విద్యార్థులు చట్టాల పై అవగాహన కల్గి ఉండాలి

షీ టీమ్ పోలీసులు

**దామరగిద్ద,ఫిబ్రవరి23(సూర్య రేఖ) :** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో షీ టీమ్ పోలీసులు విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మహిళల రక్షణ, చదువుపై శ్రద్ధ,ఉద్యోగ అవకాశాలు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్,గుడ్ టచ్‌బ్యాడ్ టచ్,బాల్య వివాహాల నివారణ,సైబర్ నేరాలు,సెల్ ఫోన్, సోషల్ మీడియా దుష్ప్రభావాలు,అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తత వంటి పలు కీలక అంశాలపై వివరంగా చర్చించారు.ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు,చేనప్ప జ్యోతి మాట్లాడుతూ.. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ధారించుకొని చదువులో శ్రద్ధ పెట్టాలని సూచించారు.ముఖ్యంగా బాలికలు విద్యను ఆయుధంగా తీసుకుని స్వయం సమృద్ధి సాధించా లని, ప్రభుత్వం అందిస్తున్న పలు విద్యా, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు.ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ వంటి చట్ట విరుద్ధ చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబ డతాయని ,ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచిం చారు. గుడ్ టచ్-బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండటం ప్రతి విద్యార్థికి అత్యంత అవసరమని తెలిపారు.అలాగే సోషల్ మీడియా, సెల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకో వద్దని హెచ్చరించారు .సైబర్ నేరాల భారీన పడకుండా ఉండేందుకు అప్రమత్తత అవసరమని చెప్పారు. బాల్య



వివాహాలు చట్ట విరుద్ధమ ని,అలాంటి సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల మాటలకు లోనుకాకుండా,ఎలాంటి అనుమానా స్పద పరిస్థితులు ఎదురైన ప్పటికీ వెంటనే పెద్దలకు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపా ధ్యాయు లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు షి టీమ్ పోలీసులు కవిత పాల్గొన్నారు.

## అదుపుతప్పి వాగులోపడ్డ ఆర్టీసీ బస్సు..





**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,ఫిబ్రవరి24 (సూర్యరేఖ)** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం షాంపూర్ వద్ద ఆర్టీసీ బస్సు అదుపుతప్పి వాగులో పడింది. ఉదయం 6గంటలకు ఆర్టీసీ ఆదిలాబాద్ బస్టాండ్ నుండి బయలుదేరిన ఆసిఫాబాద్ డిపోకు చెందిన బస్సు ఆదిలాబాద్ నుండి ఆసిఫాబాద్ కు వెళ్తుండగా సోమవారం ఉదయం7:30గంటలకు ఉట్నూర్ మండలం షాంపూర్ వద్ద ఇరుకైన వంతెనపై ఆబ్రిడ్జ్ కు ఇరువైపులా గోడలు లేకపోవడం ఎదురుగా వస్తున్న బుల్లేరో వాహనం అతివేగంగా రావడంతో బొలెరో వాహనాన్ని తప్పించబోయిన క్రమంలో ఆ ఇరుకు వంతెన బ్రిడ్జ్ కు ఢీకొని బస్సు వాగులో బోల్తా పడింది.ఆ సమయంలో బస్సులో దాదాపు 40మంది ఉన్నట్టుగా ఆర్టీసీ డ్రైవర్,కండక్టర్లు తెలిపారు. అందులో డ్రైవర్,కండక్టర్ లతో సహా 35 మందికి గాయాలు కాగా మరి కొంతమందికి తీవ్ర గాయాలు అయ్యాయి.వారిని ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.వాగులో నీటి ప్రవాహం లేకపోవడం వలన పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. మరోవైపు సోమవారం మబ్బులతో కూడి పొగ మంచు ఉండడం వలన డ్రైవర్,వాహనదారులకు దారి కనిపించకపోవడం ఒక కారణమై ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు.స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రజాపాలన అంటే ప్రజలను ఇబంది పెట్టడంలా ఉంది..

గున్నాల రంగారెడ్డి



**నాంపల్లి,హైదరాబాద్, ఫిబ్రవరి23 (సూ ర్యరేఖ)** ప్రజా సమస్యలను పరిష్క రించడంలో బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటుందని కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ...ప్రజలు ఓటు వేసి అధికారం ఇచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.ఉచిత విద్యతో పాటు, ఉచిత వైద్యాన్ని అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైం దన్నారు,మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి నేటికీ కూడా మహిళలకు ఇవ్వలేదని ఆరోపించారు.కాంగ్రెస్ పాలనలో విద్యార్థి మొదలుకొని ప్రభుత్వ ఉద్యోగి వరకు ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు.అంగన్ వాడి టీచర్లు చాలి చాలని వేతనాలతో ఉద్యోగాలు చేస్తూ జీతాలు పెంచమంటే దాడులు అరెస్టులు,ఇటు రైతులు విత్తనాలు, ఎరువులు అంధక అరిగోస పడి పండించిన పంటలకు సకాలంలో కొనుగోలు ఉండదు,ఒక వేళా కొన్నా సకాలంలో డబ్బులు రావడం లేదన్నారు.పేదల ఇండ్లు కూల్చడం,రోడ్డున పడేయడం ఒక్కటే కాంగ్రెస్ కు తేసునని అన్నారు.కాంగ్రెస్ ప్రజాపాలన అంటే ప్రజలను ఇబంధి పెట్టడంలా ఉందన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఏనుగు సత్యంబాబుని పరామర్శించిన మట్టా



**ఖమ్మం,ఫిబ్రవరి23(సూర్య రేఖ) :** కల్లూరు మండల లింగాల గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యం బాబు ఇటీవల అనారోగ్యంతో హాస్పటల్ నుంచి ఇంటికి వచ్చిన వారి నివాసంలో పరామర్శించిన వారి కుటుంబ సభ్యులతో ఆరోగ్య విషయాలు సంప్రదించి త్వరగా కోలుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరవత్ మోహన్ నాయక్,కల్లూరు మండలం కాంగ్రెస్ నాయుకులు పసుమర్తి చంద్రరావు,తక్కెళ్ళ పాటి దుర్గాప్రసాద్,యాస శ్రీకాంత్, ధారావత్ రవికుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్,కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి హేయం..

రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అంజన్ కుమార్





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే విధంగా చోటుచేసుకున్న రెండు అత్యంత ఆందోళనకర ఘటనలను ఖండిస్తున్నామని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అంజన్ కుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజక వర్గం ఆధ్వర్యంలో ఆరాంగర్ చౌరస్తా, నేషనల్ హైవే-44 పై భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి క్యాంప్ కార్యాలయం పై కాంగ్రెస్ దుండగులు దాడి చేయడం అత్యంత దురదృష్టకరమని ,ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమైన చర్య ,ప్రజలతో సంబంధాలు కొనసాగించే ప్రజా ప్రతినిధి కార్యాలయంపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేసినట్లే అని అన్నారు.ఈ ఘటనను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఇక బాన్సువాడలో రిలయన్స్ మార్ట్‌లో చోటుచేసుకున్న సంఘటన కూడా ఆందోళనకరమేనన్నారు.ఒక హిందూ మహిళ దుర్గాదేవి పాటను ప్లే చేసినందుకు అభ్యంతరం వ్యక్తం చేయడం,ఆమెతో అసభ్యంగా ప్రవర్తించడం, ఆమె కుటుంబ సభ్యుడు అడగడానికి వెళ్లగా ఘర్షణలు చోటుచేసుకోవడం, ఆ తరువాత ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం వంటి ఘటనలు సామాజిక ఐక్యతకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయన్నారు.బాన్సువాడలో పరిస్థితి ఉద్రిక్తంగా మారడం పట్ల పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోందన్నారు.శాంతి భద్రతలు కాపాడడం రాష్ట్ర ప్రభుత్వపు మొదటి బాధ్యత అని అన్నారు.ఈ రెండు అంశాలపై బాధితులను పరామర్శించేందుకు తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు బయలుదేరిన సందర్భంలో వారిని అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యగా మేము భావిస్తున్నామన్నారు.బాధితులను పరామర్శించడానికి వెళ్లే ప్రతిపక్ష నాయకుడిని అడ్డుకోవడం అనేది ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధమన్నారు.ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం భారీ ఎత్తున నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. అరాంగర్ చౌరస్తా,నేషనల్ హైవే-44 వద్ద నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమం నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోల్కొండ ప్రభారి పెద్దలు వై.శ్రీధర్,రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కడెం సుధాకర్,జిల్లా కార్యదర్శి కొమురయ్య,ఎస్సీ మోర్చా చేవెళ్ల కన్వీనర్ జోగు రవి,బీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అడికె రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కె.నరేందర్ రెడ్డి,భిక్షపతి యాదవ్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మి నారాయణ, సోల్కర్ రెడ్డి,రాచూరి రాజశేఖర్,కోరని సదానంద్, నవారు మురళీధర్ రెడ్డి,సాబాద విజయ్ కుమార్,విజయలక్ష్మి,ప్రశాంత్ రెడ్డి, రాహుళప్ప, వంశీ యాదవ్,నగేష్ యాదవ్,రావుల భాస్కర్, సంతు గౌడ్,సులిగే వెంకటేష్,పసుపుల సందీప్, వినయ్ రెడ్డి,గోదా పాండు యాదవ్, పాట్లావత్ రామారావు,సదాల రాజశేఖర్, శివ రాజ్, బ్రహ్మ చారి తదితరులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్ లో మెడల్ సాధించిన హరిక



అభినందించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,పలువురు ప్రముఖులు





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** చిన్నతనం నుంచే చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి కలిగిన వారు రాణించేందుకు తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రులు హరీష్ రావు,సబితా ఇంద్రారెడ్డి,లు అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని కాటేదాన్ డివిజన్ బాబుల్ రెడ్డినగర్ కు చెందిన పూజారి హారిక జీహెచ్ఎంసీ కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో దేవ్ కిక్ బాక్సింగ్ లో శిక్షణ పొంది, జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిన సందర్భంగా కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి,టి.హరీష్ రావు,లను వారి నివాసంలలో పూజారి హారిక,వారి కుటుంబ సభ్యులు, కోచింగ్ స్టాఫ్ మర్యాదపూర్వక ముగా కలిశారు.ఈ మేరకు హారికను వారు అభినందిం చారు .ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ 42కేజీల విభాగంలో ఒక గోల్డ్ మెడల్,రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించింది. ఇటీవల గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో రెండవ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్పులో కూడా మైనస్ 42 కేజీల ఉమెన్స్ భాగంలో గోల్డ్ మెడల్ సాధించింది .మెడల్స్ సాధిం చిన పూజారి హారికకు సబితా ఇంద్రారెడ్డి, హరీష్ రావు శాలువా కప్పి పూలబోకేతో ఘన సన్మానం తో అభినందించారు. ఈ సందర్భంగా సబితాఇం ద్రారెడ్డి,హరీష్ రావు,లు మాట్లాడుతూ .హరిక విజయానికి తల్లిదండ్రుల కృషిని,వారి కోచింగ్ స్టాఫ్ ను ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తెచ్చారని అదేవిధంగా దేశ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు లక్ష్మీ రాజ్, కొంపల్లి జగదీష్, భాస్కర్ నేత, వెంకటరమణ, సింహాద్రి, సునీల్, వేణు, అనిల్, అశోక్ కుమార్, రమేష్, ప్రవీణ్, సన్నీ,రిషి, నామాల రాము తదితరులు పాల్గొన్నారు.

# “పసిపాప ప్రాణం కంటే కుల గర్వమే పెద్దదా”

నాగర్‌కర్నూల్ ఘటనతో తెలంగాణ మనస్సాక్షి తలవంచింది.. కొవ్వొత్తులతో ర్యాలీ..




**రామాయంపేట,ఫిబ్రవరి23(సూర్య రేఖ) :** ఇంకా మాటలు రావట్లేదు..కన్నీళ్లు ఆగట్లేదు..పసిపాప నవ్వు మాయమైంది..ఒక బూటు కాలితో తన్నిన క్రూరత్వం ఓ అమాయక ప్రాణాన్ని బలి తీసుకుంది! నాగర్‌కర్నూల్‌లో చోటుచేసుకున్న ఈ అమానుష ఘటన తెలంగాణ సమాజాన్ని కుదిపేసింది.కుల అహంకారానికి పసితనమే బలవ్వాల్సి వచ్చిందా? అనే ప్రశ్న ప్రతి మనసునూ వేధిస్తోంది.రజక జాతిపై జరుగుతున్న అవమానాలు, చిన్నచూపు,దౌర్జన్యాలకు ఇది పరాకాష్ట అని యావత్ తెలంగాణ రజక జాతి ముక్తకంఠంతో ఖండిస్తోంది.“పసిపాప అని చూడకుండా బూటుతో తన్నడం ఏ మానవత్వం? ఇది నేరం కాదు-ఇది రాక్షసత్వం” అంటూ సంఘ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై మెదక్ జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో రామాయంపేటలో అత్యవసర సమావేశం నిర్వహించి ఘాటైన తీర్మానం చేశారు.తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మిరి గ్రామంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు అక్కడి రజక జాతి మహిళా గుడికి వెళ్ళినందుకు అన్యాయంగా గుల్లోనికి ఎందుకు వచ్చారని దాడి చేసి చంపడం జరిగింది.నిందితులపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.లేదంటే రాష్ట్రవ్యాప్తంగా రజక కుల సంఘాలన్నీ కలసి సహాయ నిరాకరణ ,ధర్నాలు,రాస్తారోకోలు చేపట్టి పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఐలమ్మ విగ్రహం నుండి పురవీధుల గుండ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. చనిపోయిన పసిపాప కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా ఎస్పీ,తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.“పసిపాపకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు..న్యాయం కోసం చివరి శ్వాస వరకు పోరాడతామని రజక సంఘం నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు సంఘసామి,రామాయంపేట మండల అధ్యక్షుడు పోచయ్య,గౌరవ అధ్యక్షులు చిన్న నారాయణ, ఉపాధ్యక్షులు మామిడి సిద్ధరాములు ,భాను, మ్యాతరి నర్సింలు,రామాయంపేట యూత్ సభ్యులు ఊర సత్యం,మ్యాతరీ స్వామి,నిజాంపేట అధ్యక్షు లు బూరుగుపల్లి చంద్రం,బూరుగుపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో జోరుగా కల్తీకల్లు విక్రయాలు.

ప్రాణాలు పోతున్న పట్టించుకోని అధికారులు.



**కామారెడ్డి,ఫిబ్రవరి23(సూర్య రేఖ) :** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కల్తీకల్లు విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి.అధికారుల అండదండలతో కల్తీకల్లు వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తుంది .కామారెడ్డి పట్టణానికి చెందిన కల్తీకల్లు తాగి బంధువుల ఇంటికి వెళ్ళొస్తానని వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదు.రెండు సంవత్సరాలు కావస్తున్నా ఆ అభ్యర్థి జాడ తెలియడం లేదు.అతని కుమారుడు ప్రతిరోజు తన తండ్రి గురించి ఆలోచన చేసి ఆవేదనకు గురవుతున్నాడు. అధికారులకు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో కల్తీకల్లు విగ్రహాలు అమాయకుల అనారోగ్య మారిన బడి హాస్పటల్లో చేరుతున్నారు.కొందరు ప్రాణాపాయ స్థితిలో కొట్టుముట్టు అవుతున్నారు.కల్తీకల్లుకు అడ్డుకట్టు వేస్తున్నట్లు ప్రభుత్వం చెప్తున్నా ఎక్కడ చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు.ప్రాణనష్టం జరిగితే తప్ప అధికారులు నుంచి స్పందన కరువైంది.జిల్లా కేంద్రాలతో పాటు పల్లెల వరకు చాపకింద నీరుల కల్తీకళ్ళ విగ్రహాలు సాగుతున్న సంబంధిత శాఖ అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు.కామారెడ్డి జిల్లాలో కల్తీకల్లు నియంత్రణకు ఎన్ని చర్యలు తీసుకున్న ఫలితం కనిపించడం లేదు.కల్తీకల్లు తాగి జనాలు ఆస్పత్రిలో చేరితేనే అధికారులు స్పందిస్తున్నారు.అప్పటికప్పుడు హడావిడి దాడులు నిర్వహించి అల్ప్రజోలం పట్టుకుంటున్నారు. నివారిస్తున్నామంటూ ప్రకటన చేస్తున్నారు.తీరా గంటల వ్యవధిలో శార మామూలే అన్నట్లుగా చేతులెత్తేస్తున్నారు.దీంతో కల్తీకల్లు మాఫియాకు అడ్డు అదుపు లేకుండా పోయింది.అక్రమార్కులకు తెర వెనుక నుంచి ప్రజా ప్రతినిధుల సహకారం అందిస్తున్నారని ఆరోపణలు వెళ్ళు వెత్తున్నాయి.ఓవైపు అధికారులు దాడులు నిర్వహిస్తూ కిలోల కొద్ది ఆల్ఫాజూలం పట్టుకుంటున్నారు.అయినప్పటికీ కల్తీ కల్లు తయారీ మాత్రం ఆగడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని కామారెడ్డి జిల్లా ప్రజలు కోరుచున్నారు.

## కుమ్మెర జాతరలో పసికందు మృతికి నిరసనగా కామారెడ్డిలో కొవ్వొత్తుల ర్యాలీ




**కామారెడ్డి,ఫిబ్రవరి23(సూర్య రేఖ) :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కుమ్మెర జాతరలో నిరుపేద రజక కుటుంబంపై జరిగిన దాడిలో రెండు నెలల పసిపాప మరణించడంపై బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.ఈ అమానుష ఘటనను కుల వివక్ష దాడిగా ఖండిస్తూ సోమవారం కామారెడ్డిలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.నిందితులను కఠినంగా శిక్షించి,బాధితులకు న్యాయం చేయాలని నేతలు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీసీ నాయకుడు వంశీ కృష్ణ మాట్లాడుతూ..ప్రజా పాలన అని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం,అధికార గర్వంతో దాడులు చేస్తున్న అగ్రవర్ణ నేతలను కాపాడుతోందని ఆరోపించారు.దిశ వంటి కేసుల్లో త్వరగా స్పందించే పోలీసులు, బీసీలకు న్యాయం చేయడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు.బాధితురాలు మౌనిక కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని,నిందితులపై కఠిన కేసులు నమోదు చేసి శిక్షించాలని నాగర్‌కర్నూల్ డీఎస్పీని డిమాండ్ చేశారు.

## ధన్వాడ మండల మహిళా ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి




**ధన్వాడ,ఫిబ్రవరి23(సూర్య రేఖ) :** రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పప్పెట్రి పోటీల్లో ధన్వాడ మండలానికి చెందిన ఇద్దరు మహిళ ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి లభించింది.నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కంసాన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేసే శ్వేత ధన్వాడ కురువవాడలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేసే రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి లభించింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్త నాయక్ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి అభినందించారు.



## విజయ్ సేతుపతి-సాయిపల్లవి కాంబో వచ్చేస్తుంది.. వివరాలివే

మణిరత్నం సినిమాలంటే క్రేజ్ ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ స్టార్ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి రొమాంటిక్ డ్రామా రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను మణిరత్నం ముందుగా శింబుతో కానీ ధ్రువ్ విక్రమ్‌తో కానీ అంతా చేస్తాడనుకున్నారు. కానీ అనూహ్యంగా ఈ ప్రాజెక్ట్ కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి చేతిలోకి వెళ్లింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర కథనాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇందులో సాయిపల్లవి హీరోయిన్‌గా నటించనుంది. తాజా టాక్ ప్రకారం ఇప్పటికే ఏఆర్ రెహమాన్ టీం కొన్ని ట్రాక్స్ కూడా కంపోజ్ చేసిందట. విజయ్ సేతుపతి ప్రస్తుతం చేస్తున్నసినిమాలు పూర్తవగానే.. మణిరత్నం ఈ సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు రెడీ అవుతున్నట్టు సమాచారం. త్వరలోనే ఈ మూవీ అధికారిక ప్రకటన కూడా ఉండబోతుందట. 2025లో థగ్‌లైఫ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన మణిరత్నానికి ఈ మూవీ భారీ నిరాశనే మిగిల్చింది. విజయ్ సేతుపతి ప్రస్తుతం జైలర్ 2తోపాటు పలు సినిమాలను లైన్‌లో పెట్టాడు. సాయిపల్లవి జుని ఐఙఅతోపాటు ధనుష్‌తో ఐ55, రామాయణ పార్ట్ 1, రామాయణ పార్ట్ 2లలో నటిస్తోంది.




## నాని 'ది ప్యారడైజ్' టైటిల్ సాంగ్ ప్రోమో

నాని కొత్త సినిమా 'ది ప్యారడైజ్' నుంచి టైటిల్ సాంగ్ ప్రోమో వచ్చేసింది. ఆయా షేర్... అంటూ వందలాదిమంది డ్యాన్సర్లతో నాని వేసిన స్టెప్పులకు అదిరిపోయేలా అనిరుధ్ రవిచందర్ సంగీతం ఉంది. కాసర్ల శ్యామ్ కుమార్ రచించిన ఈ పాటను అడ్డుల జంగిరెడ్డి, ఆకునూరి దేవయ్య, అనిరుధ్ రవిచందర్ ఆలపించారు. ఫిబ్రవరి 24న పూర్తి సాంగ్‌ను విడుదల చేస్తామని ప్రోమోలో ప్రకటించారు. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మోహన్‌బాబు, సంపూర్ణేశ్‌బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి నటిస్తున్నారు. భారతీయ భాషలతోపాటు ఇంగ్లిష్, స్పానిష్‌లో ఆగష్టు 21న ఈ మూవీ విడుదల కానుంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రంలో నాని ఒక ప్రేత్యకమైన గెటప్‌లో కనిపించనున్నారు. మొదటి సాంగ్ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చిత్రవర్గాలు ఇప్పటికే తెలిపాయి.

## నేచురల్ స్టార్ సరసన బాలీవుడ్ బ్యూటీ?

నేచురల్ స్టార్ నాని వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' అనే హై-వోల్టేజ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. ఇదే కాంబినేషన్‌లో వచ్చిన 'దసరా' బ్లాక్‌బస్టర్ హిట్ కావడంతో ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. 'ది ప్యారడైజ్'లో నాని పూర్తిగా కొత్త గెటప్‌లో, ఊర మాస్ క్యారెక్టర్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఈ పాత్ర కోసం ఆయన తన లుక్‌ను పూర్తిగా మార్చుకోవడం విశేషం. రగ్డ్ స్టైల్, ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్‌తో నాని మరోసారి మాస్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తున్నాడని టాక్ వినిపిస్తోంది. 'దసరా'లో చూపించిన రా ఎనర్జీకి మించి ఈసారి మరింత పవర్‌ఫుల్ ప్రెజెన్స్ ఉంటుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు, 'ఓజీ' ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో నాని ఓ స్టైలిష్ యాక్షన్ డ్రామాకు శ్రీకారం చుట్టాడు. ఈ చిత్రానికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్ ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీ, సుజీత్ సినిమాటిక్ యూనివర్స్ (రాజఖ)లో భాగమని సమాచారం. ఈ కాంబినేషన్ ప్రకటించగానే అభిమానుల్లో భారీ ఎగ్జైట్మెంట్ నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా బాలీవుడ్ సెన్సేషన్ తృప్తి డిమ్రీ పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆమె సందీప్ రెడ్డి వంగా- ప్రభాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న స్పిరిట్‌లో నటిస్తోంది. ఒకవేళ 'బ్లడీ రోమియో'లో కూడా ఆమె ఓకే అయితే, ఇది ఆమెకు రెండో తెలుగు సినిమా అవుతుంది. 'యానిమల్ ' చిత్రంతో నేషనల్ క్రష్‌గా గుర్తింపు తెచ్చుకున్న త్రిప్తి, నాని సరసన నటిస్తే ఆ ప్రాజెక్ట్‌కు మరింత క్రేజ్ రావడం ఖాయం అంటున్నారు సినీ విశ్లేషకులు.



## శ్రీలీలని పలకరిస్తున్న వరుస ఫ్లాపులు.. అయిన కూడా ఏకంగా స్టార్ హీరో సరసన ఛాన్స్?

సౌత్ ఇండస్ట్రీలో యంగ్ హీరోయిన్లలో అచ్చ తెలుగమ్మాయిగా గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల వరుస అవకాశాలతో దూసుకుపోతోంది. ఎనర్జీ, డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో తక్కువ సమయంలోనే ఆమె మంచి గుర్తింపు సంపాదించింది. రవితేజతో చేసిన ధమాకా ద్వారా తెలుగులో తొలి భారీ హిట్ అందుకున్న ఈ బ్యూటీ, హిట్లు--ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుసగా ఛాన్సులు దక్కించుకుంటూ బిజీగా మారింది. తన టాలెంట్‌తో నిర్మాతల దృష్టిని ఆకర్షిస్తూ కమర్షియల్ సినిమాల్లో ప్రత్యేక ఇమేజ్‌ను నిర్మించుకుంది. టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన నటించిన శ్రీలీల, మాస్ ఎంటర్‌టైనర్ల నుంచి లవ్ స్టోరీల వరకు విభిన్న కథలను ఎంచుకుంటూ కెరీర్‌ను విస్తరించుకుంటోంది. ఇదే సమయంలో కోలీవుడ్‌పైనా దృష్టి సారించింది. శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కిన పరాశక్తి చిత్రంతో తమిళ ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, అక్కడ కూడా అవకాశాలు అందుకుంటోంది. ఇక తాజాగా ధనుష్ హీరోగా రాజ్ కుమార్ పెరియాసామి దర్శకత్వంలో రూపొందుతున్న 'ఐ55' (వర్కింగ్ టైటిల్) ప్రాజెక్ట్‌లో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని వండ్ బార్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో సాయి పల్లవి కూడా కీలక పాత్రలో కనిపించనుండటం ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమా ద్వారా కోలీవుడ్‌లో తన స్థానం మరింత బలపరచుకోవచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్ట్ విషయంలో శ్రీలీల పేరు గట్టిగా వినిపిస్తోంది. తమిళ స్టార్ అజిత్ కుమార్ హీరోగా తెరకెక్కనున్న కొత్త చిత్రంలో ఆమె హీరోయిన్‌గా ఎంపికయ్యే అవకాశముందని టాక్ నడుస్తోంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తర్వాత రేసింగ్‌పై దృష్టి పెట్టిన అజిత్, అదే చిత్ర దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తో మరోసారి చేతులు కలపబోతున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనుందని చెబుతున్నారు. ఈ సినిమాలో అజిత్‌కు సమానంగా బలమైన మహిళా పాత్ర ఉండేలా కథను డిజైన్ చేస్తున్నారని కోలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆ పాత్ర కోసం శ్రీలీల పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఈ కాంబినేషన్ కుదిరితే, శ్రీలీల కెరీర్‌లో ఇది కీలక మైలురాయిగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ విషయంపై చిత్ర బృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ సోషల్ మీడియాలో అజిత్--శ్రీలీల కాంబినేషన్‌పై చర్చలు జోరుగా సాగుతున్నాయి.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,